


# సూర్య

ప్రతి దినపత్రిక

www.suryaa.com

గుంటూరు పల్నాడు

మంగళవారం 25 నవంబర్ 2025 - పేజీలు 10


## అవినీతిమయంగా

# ప్రాథమిక సహకార సంఘాలు

- మంగళగిరిలో బయటపడుతున్న అక్రమాలు

- కురగల్లు పీఏసీఎస్‌లో రూ. 7.77కోట్లు, మంగళగిరి పీఏసీఎస్‌లో రూ. 2.46 కోట్లు గోల్ మాల్

- కీలకసూత్రధారి కురగల్లు సీఈఓ రమేష్ అంటూ రైతుల ఆరోపణ

-సొసైటీల్లో అక్రమాలపై కొనసాగుతున్న విచారణ

మంగళగిరి, మేజర్ న్యూస్: మంగళగిరిలో ప్రాథమిక సహకార సంఘాలు (పీఏసీఎస్‌లు) అవినీతి, అక్రమాలకు నిలయాలుగా మారుతున్నాయి. రైతులకు చేయూతనివ్వాల్సిన పీఏసీఎస్ లు వారిని దోచుకుంటున్నాయి. ఉన్నతాధికారులు సకాలంలో చర్యలు తీసుకోకపోవడంతో అక్రమార్కుల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతుంది. మంగళగిరి మండలం కురగల్లు, మంగళగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో గత రెండు రోజుల క్రితం భారీ అవినీతి వెలుగు చూసిన విషయం విదితమే. పీఏసీఎస్ సీఈఓ రమేష్ రైతులకు నకిలీ ఫిక్సడ్ డిపాజిట్ బాండ్లను ఇచ్చి మొత్తం షుమారు రూ.10.23కోట్ల ను వసూలు చేసి ఆ డబ్బును బ్యాంకులో జమ చేయలేదు. మంగళగిరి పీఏసీఎస్ కు సైతం ఇన్ ఛార్జి సీఈఓగా అదనపు విధులు నిర్వర్తించిన రమేష్ అదే పీఏసీఎస్ లోనూ 11మంది రైతులకు చెందిన నగదు రూ. 1,16, 65,283లు స్వాహా చేసినట్లు గత నెల తొమ్మిదో తేదీన జీడీసీసీ ఏజీఎం, విచారణ అధికారి సుంకర శ్రీనివాసన్ తన ప్రాథమిక విచారణలో వెల్లడించినట్లు సమాచారం. అయితే మిగిలిన రైతులకు నోటీసులు అందజేసి ఎవరెవరు ఎంత డిపాజిట్ చేశారనే విషయాన్ని వెల్లడించాల్సిన విచారణ

2లో

“ నకిలీ ఫిక్సడ్ డిపాజిట్ పత్రాలతో రైతులకు బురిడీ

మంగళగిరి, కురగల్లు పీఏసీఎస్ లో నకిలీ ఫిక్సడ్ డిపాజిట్ పత్రాలతో సీఈఓ రమేష్ రైతులను గత ఐదేళ్లుగా బురిడీ కొట్టిస్తోన్నాడు. కురగల్లులో 114 మంది రైతులకు 104 నకిలీ ఫిక్సడ్ డిపాజిట్ పత్రాలను ఇచ్చి షుమారు రూ. 7.77 కోట్లు స్వాహా చేయగా మంగళగిరి పీఏసీఎస్ లో 101 మంది రైతులకు నకిలీ డిపాజిట్ పత్రాలు ఇచ్చి షుమారు రూ. 2.46 కోట్లను స్వాహా చేసినట్లు ప్రాథమిక విచారణలో తేల్చారు. ”




## మార్చినాటికి రెండోదశ టిడ్కో ఇళ్ల

# నిర్మాణం పూర్తి కావాలి

- శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు

**యడ్లపాడు (చిలకలూరిపేట) మేజర్ న్యూస్:** గతంలో టీడీపీ ప్రభుత్వంలో తొలిదశలో పూర్తిచేసిన టిడ్కో ఇళ్లను ఇప్పటికే లబ్ధిదారులకు కేటాయించడం జరిగిందని, రెండోదశలో నిర్మిస్తున్న 1008 ఇళ్లనిర్మాణం, మౌలిక వసతుల కల్పనను మార్చినాటికి పూర్తిచేయాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అధికారుల్ని ఆదేశించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో టీడీపీ హాయాంలో మంజూరైన ఇళ్లనిర్మాణం నేటికీ అసంపూర్తిగా మిగలడం దురదృష్టకరమని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన స్థానిక ఎన్టీఆర్ నగర్లో నిర్మిస్తున్న రెండో దశ టిడ్కో గృహాల్లో రూ.718 కోట్లతో చేపట్టిన మౌలిక వసతుల కల్పన పనులకు కూటమినాయకులు, అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు.

2లో



## జిల్లాలో ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డులు

# జారీ అయ్యేలా చర్యలు

- రెవెన్యూ అధికారులకు కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశాలు

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** జిల్లాలో డేట్ ఆఫ్ భర్త్ సర్టిఫికేట్ లేని కారణంగా అధార్ కార్డులు లేనివారిని గుర్తించి వారికి ఆధార్ కార్డులు జారీ చేసేలా రెవెన్యూ అధికారులు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశమందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవ రెవెన్యూ అంశాలు రీ సర్వే , గృహనిర్మాణం, గ్రామ వార్డు సచివాలయ సేవలు, ఉపాధి హామీ పథకం అంశాలపై సబ్ కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారి, మున్సిపల్ కమిషనర్లు, ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

వివరాలు 2లో...

## చేనేత కార్మికులకు 12 శాతం

# మజూరి పెంపుదల ఒప్పందం



**మంగళగిరి, మేజర్ న్యూస్:** చేనేత కార్మికులకు 12 శాతం మజూరి పెంపుదల ఒప్పందం కుదిరింది. ఈ నెల 12వ తేదీ చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మాస్టర్ వీవర్స్ అసోసియేషన్, చేనేత ఉత్పత్తి, విక్రయదారుల సంఘానికి మంగళ గిరిలో చేనేత కార్మికులకు 40 శాతం మజూరి పెంచాలని వినతిపత్రం అందజేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో సోమవారం చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ, మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ ప్రతినిధులు నగరంలోని అసోసియేషన్ హాల్ లో చర్చలు జరిపారు. ప్రస్తుతం చేనేత కార్మికులకు ఇస్తున్న మజూరిపై 12 శాతం మజూరీ పెంపుదలకు ఏకగ్రీవంగా ఆమోదించారు. చేనేత ఉత్పత్తిదారులు, మాస్టర్ వీవర్స్ అసోసియేషన్, చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ నాయకులు ఒప్పంద పత్రం పై సంతకాలు చేశారు. ఈ చర్చల్లో చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ పిల్లలమర్రి బాలకృష్ణ, కమిటీ ప్రతినిధులు గుత్తికొండ ధనుంజయరావు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, కూరపాటి కోటేశ్వరరావు, రామనాథం పూర్ణచంద్రరావు జన్మదిన వెంకట సుబ్బారావు, కవితరపు వెంకటేశ్వరరావు భీమిశెట్టి బాల తేదేరు, వి దుర్గాప్రసాద్, డోకుపర్తి రామారావు, బత్తుల గిరిబాబు,

2లో

# ఏపీ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ పోస్టర్ విడుదల

జనవరి 4 న తెనాలిలో వేడుకలు

విజేతలకు 2 లక్షల నగదు బహుమతులు

తెనాలి, మేజర్ న్యూస్ : ఎలాంటి ఎంట్రీ ఫీజు లేకుండా ‘ మా-ఏపి’ అత్యంత ప్రతిష్టాత్మకంగా 2026 జనవరి 4 న తెనాలిలో నిర్వహిస్తున్న ఆంధ్ర ప్రదేశ్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ పోస్టర్ ను కన్వీనర్, సినీదర్శకుడు దిలీప్ రాజా విడుదల చేశారు. స్థానిక మా-ఏపి కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రత్యేక సదస్సులో ఆయన మాట్లాడుతూ ఈ పోటీలు కేవలం ఆంధ్రప్రదేశ్ లోని ఔత్సాహిక కళాకారులను ప్రోత్సహించేందుకు మాత్రమే రాష్ట్రవ్యాప్తంగా ఈ షార్ట్ ఫిలిం పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇతర రాష్ట్రాల ఎంట్రీలకు ప్రవేశం లేదు అన్నారు. 15 నిమిషాల నిడివి మించకుండా డిశంబర్ 25 లోగా షార్ట్ ఫిల్మ్ ఎంట్రీలను “మా- ఏపీ’ కార్యాలయం, ఆలపాటి నగర్,

2లో



# అవినీతిమయంగా ప్రాథమిక సహకార సంఘాలు



మొదటి పేజీ తరువాయి

అధికారి శ్రీనివాసన్ మిన్నకుండిపోవడం పై పలువురు రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రాథమిక విచారణ అనంతరం కూడా 90 మంది రైతులు సుమారు రూ. 1.20 కోట్లు డిపాజిట్ చెల్లించినట్లు చెబుతున్నారు. ఈ కుంభకోణంలో ఖచ్చితంగా జీడీసీసీ ఎంజీఎం శ్రీనివాసన్ తో పాటు మంగళగిరి పీఏసీఎస్ సిబ్బంది శ్రీనివాస్, ఉమా శంకర్ రెడ్డి పాత్ర కూడా ఉందని రైతులు ఆరోపిస్తున్నారు. వాస్తవానికి గత అక్టోబర్ నెల 30వ తేదీన సీఈఓ రమేష్ ను విధుల నుంచి తొలగించారు. అయితే ఈ విషయం రైతులకు తెలియకపోవడంతో నవంబరు నెలలోనూ మరి కొందరు రైతులు ఫిక్సడ్ డిపాజిట్లు చేసి మోసపోవడం కొసమెరుపు.






కురగల్లు సీఈఓ రమేష్

## సొసైటీల్లో గత ఐదేళ్లుగా జరుగుతున్న మాయాజాలం

కాగా మంగళగిరి, కురగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో గత ఐదేళ్ల కాలంగా ఈ తరహా అవినీతి కొనసాగుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతి ఏడాది ఆడిట్ నిర్వహించేందుకు వచ్చే అధికారులను సైతం కురగల్లు సీఈఓ రమేష్ మామూళ్లు ఇచ్చి అన్నీ సక్రమంగా ఉన్నట్లు రిపోర్టు ఇప్పించుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

మంగళగిరి పీఏసీఎస్ లో రైతుల ఫిక్సడ్ డిపాజిట్లకు సంబంధించిన నగదును కురగల్లు పీఏసీఎస్ లో ఫిక్సడ్ డిపాజిట్ లు చేసిన రైతులకు ప్రతి నెలా క్రమం తప్పకుండా వడ్డీ చెల్లిస్తుండటం కొసమెరుపు.

## విచారణ చేపట్టిన ఉన్నతాధికారులు

మంగళగిరి, కురగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో జరిగిన సుమారు రూ. 10.23 కోట్ల అవినీతి వ్యవహారంపై సోమవారం జీడీసీసీ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఉమాదేవి నేతృత్వంలో మరో ముగ్గురు అధికారుల బృందం విచారణ చేపట్టారు. నగరంలోని జీడీసీసీ బ్రాంచిలో రికార్డులు తనిఖీ నిర్వహించారు. ఆయా సొసైటీల పరిధిలోని రైతుల డిపాజిట్ పత్రాలను పరిశీలించి వివరాలను నమోదు చేసుకున్నారు. ఎంత మంది రైతులు మోసపోయారు? ఎంత మేరకు నగదు కుంభకోణం జరిగింది? పాత్రధారులు, సూత్రధారులు ఎవరెవరు ? అనేది పూర్తి విచారణలో తేలాల్సి ఉంది.

## జీడీసీసీ బ్యాంక్ ఎదుట బాధిత రైతుల ఆందోళన తమకు న్యాయం చేయాలంటూ వేడుకోలు

ఆరుగాలం శ్రమించి కూడబెట్టిన సొమ్మును కురగల్లు, మంగళగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో ఫిక్సడ్ డిపాజిట్లు చేసుకుంటే సీఈఓ రమేష్ తమను నిలువునా మోసగించాడని పలువురు బాధిత రైతులు సోమవారం నగరంలోని ది గుంటూరు డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ మంగళగిరి బ్రాంచి ఎదుట ఆందోళన వ్యక్తం చేశారు. తమకు నెలనెలా వడ్డీ చెల్లిస్తుంటే ఇంతకాలం అనుమానం రాలేదని, నకిలీ ఫిక్సడ్ డిపాజిట్ పత్రాలు ఇచ్చి ఇలా మోసగిస్తాడని కలలో కూడా ఊహించలేదని వాపోయారు. అయితే ఈ కుంభకోణం వెనుక పలువురు అధికారులు, సిబ్బంది కూడా ఉండి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. పీఏసీఎస్ లో తాము ఫిక్సడ్ చేసిన నగదును ఇప్పించి న్యాయం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంగళగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ కు విజ్ఞప్తి చేశారు.

# పి.జి.ఆర్.ఎస్ లో ఉచిత నేత్ర పరీక్షలు

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)కు వస్తున్న ప్రజలకు ఉచిత నేత్ర పరీక్షలు జరుపుటకు ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఈ మేరకు గుంటూరు సుదర్శని కంటి ఆసుపత్రి మొబైల్ యూనిట్ ను ఎస్.ఆర్ శంకరన్ సమావేశ మందిరం ఆవరణలో నేత్ర పరీక్షలు నిర్వహించుటకు అనుమతించారు. ప్రతి సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నేత్ర పరీక్షలు నిర్వహిస్తారు. జిల్లా కలెక్టర్ మొబైల్ యూనిట్ ను తనిఖీ చేశారు. సుదర్శని కంటి ఆసుపత్రి వైద్యులు డా. రాజేష్ గణేశుని వివరాలను తెలిపారు. " విజన్ ఆన్ వీల్స్" అను పిలవబడు సంచార నేత్ర వైద్యశాలను ఉపయోగించి, ప్రజలకు ఉచితంగా కంటి వైద్య శిబిరము నిర్వహిస్తున్నారు. ఈ శిబిరంలో అన్నీ రకాల కంటి పరీక్షలు జరిపి, ఉచితంగా మందులు అందిస్తామని తెలిపారు. ఆపరేషనులు అవసరమైన అర్హులైన నిరుపేదలకు ఉచితంగా కొత్తపేట సుదర్శని కంటి ఆసుపత్రిలో నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, సుదర్శని కంటి ఆసుపత్రి వైద్యులు డా.దుర్గా చైతన్య, డా.అదితి సిబ్బంది పాల్గొన్నారు.



# మార్చినాటికి రెండోదశ టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలి

మొదటి పేజీ తరువాయి

**టిడ్కోఇళ్లనిర్మాణం.. వైసీపీ హయాంలో పునాదుల దశ కూడా పూర్తికాలేదు..**

తాను మంత్రిగా ఉన్నప్పుడే రెండోదశకింద నాటి టీడీపీ ప్రభుత్వం 1008 టిడ్కో ఇళ్లు మంజూరు చేసిందని, అప్పుడు ప్రారంభించిన నిర్మాణపనుల్ని వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో పునాదులు కూడా పూర్తిచేయలేకపోయిందని ప్రత్తిపాటి చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న మౌలిక వసతుల కల్పనలో భాగంగా రోడ్లు, డ్రైన్లనిర్మాణం, విద్యుత్..తాగునీటి సౌకర్యంతో పాటు అన్నిరకాల ఏర్పాట్లపై కూటమిప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఇప్పటికే లబ్ధిదారులు నివాసముంటున్న టిడ్కో గృహాల్లో తలెత్తే చిన్నచిన్న సమస్యల పరిష్కారానికి నివాసముండేవారే కమిటీలుగా ఏర్పడి తమ ఇబ్బందుల్ని అధిగమించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, టీడీపీ నాయకులు వినాయకరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డులు జారీ అయ్యేలా చర్యలు

మొదటి పేజీ తరువాయి

నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ రీసర్వేలో మ్యుటేషన్ల ధరఖాస్తులపై రెవెన్యూ డివిజన్ అధికారులు పత్యేక శ్రద్ధ తీసుకొని పరిశీలించాలన్నారు. రెవెన్యూ అంశాలకు సంబంధించిన అర్జీల పరిష్కారంను మరింతగా మెరుగుపర్చాలన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరిని పీఎం అవాస్ యోజన గ్రామీణ్ లో డిమాండ్ సర్వేలో నమోదు చేయాలన్నారు. ఉగాది నాటికి నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేలా నిర్మాణాల చర్యలు తీసుకోవాలి. తల్లికి వందనం పథకం ఎన్ పీ సీ , ఆటో డ్రైవర్ల సేవలో కేవైసీ పెండింగ్ ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కౌసలం సర్వేను పూర్తి చేయాలన్నారు. స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీని పూర్తి చేయాలన్నారు. సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించేలా ఎంపీడీవోలు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. మండలస్థాయిలో సచివాలయం ఉద్యోగులతో వారానికి ఒకసారి ఖచ్చితంగా ఎంపీడివోలు సమావేశం నిర్వహించి సమీక్షించాలన్నారు. ఉపాధిహామీ పథకం శ్రామికుల ఈ కేవైసీ పూర్తి చేయాలన్నారు. పల్లెపండుగలో మంజూరు చేసిన పనులు



గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ రీసర్వే నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం నిర్వహించేలా తహశీల్దార్లు, రెవెన్యూ డివిజన్ అధికారులు క్షేత్రస్థాయిలో నింతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, జిల్లా పరిషత్ సీఈఓ వి జ్యోతి బసు, హసింగ్ పీడీ ప్రసాదు, డ్వామా పీడీ శంకర్, డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మి, డీపీఓ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలకు విద్య ఎంపిక

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** పెదనందిపాడు మండలం, పాలపర్రులోని శ్రీ నారసింహ ప్రభుత్వ ఉన్నత పాఠశాల చెందిన 10వ తరగతి విద్యార్థిని షేక్ ఫాజిలా, 9వ తరగతి విద్యార్థిని ఏం విద్య, ఎనిమిదో తరగతి విద్యార్థి షేక్ రఫాన్ ఈనెల 23వ తేదీన తెనాలి లొ జరిగిన జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలలో ప్రథమ స్థానం పొంది రాష్ట్ర స్థాయి కి ఎంపిక కావడం ఎంతో అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాసరావు అన్నారు ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను వారికి తర్ఫీదు ఇచ్చిన ఉపాధ్యాయులను వారు అభినందించారు రాష్ట్ర స్థాయిలో కూడా విద్యార్థులు గెలుపొందే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఈ సందర్భంగా ఎం శ్రీనివాసరావు అన్నారు పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు మరియు తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు.

# విత్తనాల కొనుగోలులో రైతులు అప్రమత్తంగా ఉండాలి

**కొల్లిపర, మేజర్ న్యూస్ :** మండలంలోని విత్తన దుకాణాలను మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజన్లో వేసే జొన్న, మొక్కజొన్న విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు లైసెన్స్ ఉన్న షాపుల్లో మాత్రమే కొనుగోలు చేయాలని రైతులు తప్పనిసరిగా విత్తనాలు కొనుగోలు బిల్లును తీసుకొని జాగ్రత్త చేసుకోవాలని అన్నారు. వరి కొనుగోలు చేయడానికి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం అమ్మే రైతులు ఆర్ కె ఎస్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. విత్తన దుకాణాలు వ్యాపారులు ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, వారి లైసెన్సును రద్దు చేస్తమని తెలిపారు.

# ఏపి షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ పోస్టర్ విడుదల

మొదటి పేజీ తరువాయి

సుల్తానాబాద్, తెనాలి 522 202" చిరునామాకు పెన్‌డ్రైవ్ తో నటీనటుల ఆధార్ కార్డులు, ఫోటోలు జతపరచి పంపించవలసిందిగా ఆయన తెలిపారు. కథాంశాలలో ఏమతాన్ని, కులాన్ని, రాజకీయ పార్టీలను విమర్శించకుండా కంటెంట్ ఉండాలని దిలీప్ రాజా వివరించారు. సమాజంపై విషం చిమ్ముతున్న కొన్ని వ్యవస్థలు, తల్లిలాంటి దేశం భద్రతకు సవాళ్ళుగా నిలిచిన కొన్ని శక్తులపై కెమెరా కన్ను పెట్టాలని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అయితే కథాంశాలను ఎంపిక చేసుకునే పూర్తి స్వేచ్ఛ దర్శక నిర్మాతలదేనని ఆయన స్పష్టం చేశారు. విజేతలకు సూపర్ స్టార్ కృష్ణ స్మారక ప్రథమ బహుమతిగా రూ. 50 వేలు, మహానటి సావిత్రి స్మారక ద్వితీయ బహుమతికి రూ. 30 వేలు, కొంగర జగ్గయ్య స్మారక తృతీయ బహుమతికి రూ. 20 వేలు, గుమ్మడి వెంకటేశ్వరరావు, జమునల పేరుతో రెండు కన్సోలేషన్ బహుమతులకు రూ.20 వేల నగదు బహుమతులు అందజేస్తామని కో- కన్వీనర్, దర్శకుడు అచ్చన శ్రీనివాస యాదవ్ పేర్కొన్నారు. తెనాలిలో ఈ షార్ట్ ఫిల్మ్ షూటింగులు తీసుకునే యూనిట్లకు లొకేషన్ లు, ట్రాక్ అండ్ ట్రాలీ, బేబీ, జూనియర్, 2 కెవి లైట్లు, రిఫ్లెక్టర్లు 'మా-ఏపి' ఉచితంగా అందిస్తుందన్నారు. ఉత్తమ నటుడు, నటి లాంటి వ్యక్తిగత బహుమతులను స్వర్గీయ గోవిందరాజుల సుబ్బారావు, కాంచనమాల, ఏవీయస్, చక్రపాణి, బొల్లిముంత శివరామ కృష్ణ, మోదుకూరి జాన్సన్, సభారంజని, వల్లూరి వెంకట్రామయ్య చౌదరి, ఏవీ సుబ్బారావు, కన్నెగంటి నాసరయ్య, ఆకుల వెంకయ్యల పేరిట విజేతలకు పర్మినెంట్ షీల్డ్, ప్రశంసాపత్రం అందుకుంటారని శ్రీనివాస యాదవ్ వివరించారు. కాగా ఎంట్రీ ఫారంతో పూర్తి నియమనిబంధనలు తెలుసుకునేందుకు maaapunion@gmail.com మెయిల్ చేసి తెలుసుకోవచ్చని లేదా పై చిరునామాను సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో దర్శకుడు గాజులపల్లి రాముడు, మా- ఏపి సభ్యులు పినపాటి సురేష్ బాబు, మంచాల విజయ కిషోర్, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ ఈదర పూర్ణ చంద్, రోటేరియన్ కన్నెగంటి మురళి, కాకుమాను యర్రబాబు, కన్నెగంటి మధు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు 12 శాతం మజూరి పెంపుదల ఒప్పందం

మొదటి పేజీ తరువాయి

గజవల్లి వెంకట కృష్ణారావు, దొడ్డి ఈశ్వరరావు. మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ చేనేత ఉత్పత్తి వస్త్ర విక్రయదారుల సంఘం ప్రతినిధులు జొన్నాదుల వరప్రసాద రావు, రావెల శివ సత్యనారాయణ, కాసుల రవి, పొట్లాబత్తుని లక్ష్మణరావు, ఊట్ల సుబ్బారావు, ఫణిదపు వీరాస్వామి, మునగాల సీతారామస్వామి, నీలి నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. కుదిరిన ఒప్పందం ప్రకారం మజూరి ది 1-12-2025 నుండి ది30-11-207 వరకు అమలులో ఉంటుందని ఇరువురు తెలియజేశారు. చర్చలు మంచి వాతావరణంలో జరగటంతో ఇరువురు ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తాం

**– ఏఐసీసీ పరిశీలకులు సౌమ్య రెడ్డి**



**తెనాలి, మేజర్ న్యూస్ :** స్వాతంత్రం వచ్చిన నాటి నుండి దేశాభివృద్ధికి ఎనలేని కృషిచేసిన జాతీయ కాంగ్రెస్ పార్టీ కి పూర్వ వైభవం తేచ్చేందుకు అందరూ కృషి చేయాలని ఏఐసీసీ పరిశీలకులు, కర్ణాటక కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు సౌమ్యారెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమం సోమవారం ఆమె తెనాలిలో ప్రారంభించారు. తొలుత కాంగ్రెస్ పార్టీ తెనాలినియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ చ%శీ%దు సాంబశివుడు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పలువురు విద్యార్థి విభాగ నాయకులు సౌమ్యారెడ్డి కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మారిసుపేట లో ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సభ లో సౌమ్యారెడ్డి మాట్లాడుతూ భారత దేశంలో కాంగ్రెస్ పార్టీ కి ప్రత్యేక చరిత్ర ఉందని అన్నారు. దేశంలో అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి దేశాన్ని అభివృద్ధి పదంలో నడిపించిన ఘనత కాంగ్రెస్ పార్టీ కే దక్కుతుందని అన్నారు. జవహర్లాల్ నెహ్రూ నుండి ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్ వంటి ఎందరో మహనీయులు భారతదేశ అభివృద్ధి కి కృషి చేసినట్లు ఆమె తెలిపారు. ప్రజాస్వామ్య బద్ధంగా దేశం ను పాలించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. జిల్లా, మండల స్థాయిలో విభాగాల్లో నియామకాలు చేపట్టేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టినట్లు చెప్పారు. పరిశీలన అనంతరం నివేదికను ఉన్నత స్థాయి నాయకులకు అందించనున్నట్లు చెప్పారు. తెనాలి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ చందు సాంబశివుడు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ స%శీ%స్తాగత నిర్మాణ కార్యక్రమాలు జరుగుతున్నాయి అందులో భాగంగా జిల్లాస్థా యిలో పర్యటించి ప్రజాభిప్రాయ సేకరణ చేసి నివేదిక ఇచ్చేందుకు సౌమ్య రెడ్డి తెనాలి వచ్చినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర విభజన వల్ల కాంగ్రెస్ పార్టీ కొంత నష్టపోయిందనీ, ఆ నష్టానికి పూడ్చేందుకు పార్టీ శ్రేణులు తమ వంతు కృషి చేసి పార్టీ బలోపేతానికి సహకారం అందించాలని కోరారు. దేశంలో విద్యాలయాలు, ప్రాజెక్టులు నిర్మాణంతోపాటు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ చేసిన కృషి ఎనలేనిదని ఆయన అన్నారు. తొలుత కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో స్థానిక బోసురోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్సీ సెల్ అధ్యక్షులు రామకృష్ణ, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు కరీం, లీగల్ సెల్ ఆధ్వర్యంలో ర్యాలీగా బయలుదేరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ ఏఐసీసీ పరిశీలకులు సౌమ్య రెడ్డికి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు తాడికొండ వెంకటేశ్వరరావు, అయ్యప్ప, డీసీసీ ప్రెసిడెంట్ చిలకా విజయ్ కుమార్, సుదీర్, సునీల్, తెనాలి టౌన్ ప్రెసిడెంట్ పొన్నూరు నాగ సూర్య శేశి ధర్, గుంటూరు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా రామకృష్ణ, తెనాలి టౌన్ ఉపాధ్యక్షుడు గుర్రం శ్రీనివాస్, ఎన్ ఎస్ యు కరీం శివకుమార్, మాధవరావు, కోటేశ్వరరావు, అశోక్, కృష్ణ, శంకర్, అఖిల్, రమేష్, శ్రీను, పూలేరామ్, మల్లిఖార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్

**– న్యాయమూర్తి టి.ప్రవళిక**



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:** వచ్చే నెల డిసెంబర్ 13 రెండవ శనివారం రోజున మండల న్యాయ సేవాధికార సంస్థ, పిడుగురాళ్ల వారి ఆధ్వర్యంలో స్థానిక సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు ప్రాంగణంలో జాతి అలోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లుగా మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ కం సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లుగా మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ కమ్ సివిల్ జడ్జ్ (జూనియర్ డివిజన్) టి. ప్రవళిక నేడు ఒక ప్రకటనలో తెలియ పరచారు. పిడుగురాళ్ల కోర్టు పరిధిలోని కక్షిదారులు ఈ జాతీయ లోక్ అదాలత్ నందు రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, కుటుంబ తగాదాలు, ప్రీ లిటిగేషన్ కేసులు, తదితర కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చునని తెలియజేశారు. డిసెంబర్ 13 రెండవ శనివారం పిడుగురాళ్ల సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు ప్రాంగణంలో జాతీయాలోక్ అదాలతో జరుగును కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవలసినదిగా కోరినారు.

## 27 న మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెనాలి రాక

**కొల్లిపర, మేజర్ న్యూస్ :** ద్యావంతులు ప్రజ్ఞాశాలి డాక్టర్ పెమ్మ రాజు దుర్గా కామేశ్వరరావు కు భారత జ్యోతి అవార్డును తెనాలి ప్రచురణాలు నేతృత్వంలో ఈ నెల 27వ తేదీ తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో మాజీ భారత ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు చేతుల మీదుగా అందజేయనున్నట్లు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రిక ను ఆవిష్కరించారు. ఈ సన్మాన సభలో అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ మండలి బుద్ధ ప్రసాద్, హైకోర్టు అడ్వకేట్ కె ఇంద్ర నీల్ బాబు, రోటరీ క్లబ్ ఆఫ్ వైకుంటపురం అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు తెనాలి డబల్ హార్స్ మినప గుళ్ళు అధినేత మునగాల మోహన్ ప్రసాద్, కుమార్ పంప్స్ అధినేత కొత్త మాసు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొంటారని తెలిపారు.

## ప్రమాదంలో గాయపడ్డ యువకుడు మృతి

**కొల్లిపర, మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో గాయపడి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాజేష్గా(34) మృతి చెందాడు. అమర్తలూరు మండలం మానుకొండ గ్రామానికి చెందిన మానుకొండ రాజేష్ ఈనెల 17వ తేదీన వల్లభపురం గ్రామానికి సెంట్రింగ్ పనికి వచ్చి తిరిగి వెళు తుండగా దంతలూరు గ్రామం వద్ద ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం డీ కొంది. తీవ్రంగా గాయపడ్డ రాజేష్ చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ రాజేష్ మృతిచెందారు.
మృతుని భార్య రమ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై టీ కోటేశ్వరరావు తెలిపారు.

## క్రీడలలో సెయింట్ ఆన్స్ విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన

**యడ్లపాడు, మేజర్ న్యూస్ :** ఈనెల 21, 22 తేదీలలో నంద్యాలలో జరిగిన రీజనల్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ ఫెస్ట్, ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ అండ్ డాన్స్ కాంపిటీషన్‌లో య డ్లపాడు సెయింట్ ఆన్స్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు,జూనియర్ కాలేజ్ విద్యార్థినిలు క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబర్చారు.త్రో బాల్, కోకో, కబడ్డీ విభాగాలలో సెయింట్ ఆన్స్ హై స్కూల్ బృందాలు రన్నర్లుగానిలిచాయి. అంతేకాక, ఇంటర్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు డాన్స్ కాంపిటీషన్‌లో మొదటి బహుమతిని సాధించి ప్రత్యేక ఆకర్షణగానిలిచారు.విజేతలకు ముఖ్య అతిథిగా హాజరైన నంద్యాల ఎమ్మెల్యే మహమ్మద్ ఫరూక్ ట్రోఫీలు మరియు బహుమతులను అందజేశారు.
ఈ సందర్భంగా హై స్కూల్ హెచ్.ఎమ్. రోజా సిస్టర్, జూనియర్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రీతి సిస్టర్ విజేతలైన విద్యార్థినీ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక బృందాన్ని అభినందించారు.కార్యక్రమంలో మదర్ జ్ఞానమేరి, స్టార్ సిస్టర్, శాంత సిస్టర్ పాల్గొని విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు.






## దుగ్గిరాల మండల గ్రామాల్లో రైతన్న మీకోసం

**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు దుగ్గిరాల మండలంలోని గ్రామాలలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని వ్యవసాయ మరియు అనుబంధ శాఖల సంయుక్తంగా నిర్వహించారు .కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందేశం తో కూడిన కరపత్రాలు ను పంపిణీ చేశారు. తెనాలి సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఆర్ విజయబాబు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలు సాధించడంలో వ్యవసాయ రంగం చాలా కీలకమని తెలిపారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారత పంటల సాగు చేయడం అగ్రిటెక్ విలువ ఆధారత ఆహార ఉత్పత్తులు తయారీ ప్రభుత్వం నుండి మద్దతు అనే పంచ సూత్రాలు పాటిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అగ్రగామిగా మార్చేందుకు ప్రభుత్వ వ్యవసాయ అనుబంధ శాఖలతో పాటుగా రైతులు కలిసి కృషి చేయాలని కోరారు. రైతన్న మీకోసం కార్యక్రమం గ్రామాల్లో వారం రోజులు పాటు నిర్వహిస్తున్నట్లుగా తెలియజేశారు .వ్యవసాయ శాఖల అధికారులు శాస్త్రవేత్తలు, ప్రజాప్రతినిధులు గ్రామస్థాయి సిబ్బంది ,రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని, రైతులు కూడా భాగస్వామ్యం కావాలని విజయబాబు తెలిపారు.

## సిఐటియు జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

**కొల్లిపర, మేజర్ న్యూస్ :** సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు ను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు ములకా శివ సాంబిరెడ్డి కోరారు. కొల్లిపర కోపరేటివ్ సొసైటీ కార్యాలయం ఆవరణలో మహాసభల కరపత్రం ఉద్యోగులతో కలిసి ఆవిష్కరించారు. డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరిగే ఐదు రోజుల సిఐటియు మహాసభలో ఆయా రాష్ట్రాల్లో కార్మిక హక్కుల కోసం పోరాడిన ఉద్దండులు విదేశీ కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. దేశవ్యాప్తంగా కార్మిక వర్గాన్ని ఐక్యపరచటం సిఐటియు ఆశయమని కార్మిక కర్షక ఐక్యత కోసం కృషి చేస్తుందని పేర్కొన్నారు. స్వాతంత్రం వచ్చిన 75 సంవత్సరాలు కార్మిక వర్గం ఎన్నడు ఇన్ని కష్టాలు ఎదుర్కోలేదని పాలకులు పెట్టుబడిదారులు ఒక్కటై కార్మిక వర్గం పై దాడి చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఐదు రోజులు పాటు జరిగే మహాసభలు జయప్రదం కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కొల్లిపర సహకార సంఘం సీఈవో గుదిబండి శివనాగిరెడ్డి తూములూరు సహకార సంఘం సీఈవో ఆరుమళ్ళ పూర్ణ రెడ్డి బొంతు లక్ష్మారెడ్డి అత్తోట సహకార సంఘం సీఈవో గనిపి శెట్టి విజయ భాస్కర్ వల్లభాపురం సహకార సంఘం సీఈవో గంపల వెంకటరావు ఎర్ర కోటేశ్వరరావు అవుతూ స్వాతి వల్లభాపురం గౌతమి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా ట్రాక్టర్లు సీజ్

**కొల్లిపర, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న 9 ట్రాక్టర్లను సీజ్ సీజ్ చేసినట్లు ఎస్ఐ పి కోటేశ్వరరావు గురువారం తెలిపారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు మున్నంగి ఇసుక రీచ్ లో దాడులు నిర్వహించమని పేర్కొన్నారు. నిందితులపై కేసుల నమోదు చేసి తదుపరి చర్యల నిమిత్తం తాసిల్దార్ కార్యాలయానికి సమాచారం అందించామని పేర్కొన్నారు.

# హౌసింగ్ కాలనీ సమస్యలు పరిష్కరించండి

**కొల్లిపర, మేజర్ న్యూస్ :** కొల్లిపర మండలంలోని గుది బండి వారి పాలెం గ్రామ హౌసింగ్ కాలనీ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఎం తెనాలి రూరల్ కార్యదర్శి ములకా శివ సాంబిరెడ్డి ఆధ్వర్యంలో తహసిల్దార్ జి సిద్ధార్థ కు సోమవారం వినతిపత్రం అందజేశారు. వర్షాకాలంలో సరైన రహదారు లేకపోవడం వలన నడవటం ఇబ్బందిగా ఉందని, సైడ్ డ్రైన్స్ లేకపోవటం వలన ఇళ్లల్లో వాడుకున్న నీరు కూడా రోడ్ల మీదకు వచ్చి మురుగు వాసన దోమలుకారణంగా అంటురోగాలను బారిన పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ నుండి అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవటం లేదని వారు వాపోయారు. సమస్యను పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చందోలు పద్మ ముద్ర బోయిన నాగరాజు కల్వకొల్లు



గోపికృష్ణ మాచర్ల తులసమ్మ పోలపల్లి విజయ ముద్రబోయిన నాగ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు

# ఆర్.వి.ఆర్ లో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** స్మార్ట్ సిటీ ఎకోసిస్టమ్ అభివృద్ధిలో దేశవ్యాప్తంగా ఉన్న నిపుణులు తమ కళాశాలను వేదికగా తీసుకుని అధ్యాపకులకు శిక్షణ అందించడం గర్వకారణమని, ఈ కార్యక్రమానికి %ాూాూా% మరియు %ూా×జుూ% అందిస్తున్న సహకారం ప్రశంసనీయమని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని ఒక ప్రకటనలో తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలతో పర్యావరణ హిత నగరాల రూపకల్పనకు అధ్యాపకులకు అవసరమైన శిక్షణను అందించే లక్ష్యంతో ATAL-AICTE ఆధ్వర్యంలో నవంబర్ 24 నుండి 29, 2025 వరకు నిర్వహించబడుతున్న "ఇంటిగ్రేషన్ ఆఫ్ గ్రీన్ ఎనర్జీ అండ్ ఇన్ యుటిలిటీ అండ్ ట్రాన్స్పోర్టేషన్ సిస్టమ్స్ ఫర్ షేపింగ్ సస్టైనబుల్ స్మార్ట్ సిటీ ఎకోసిస్టమ్స్" ఆన్లైన్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ సోమవారం నాడు స్థానిక చౌడవరంలోని ఆర్.వి.ఆర్ %ు% జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ప్రారంభించారు. సస్టైనబుల్ స్మార్ట్ సిటీల నిర్మాణానికి అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ సస్టైనబుల్ స్మార్ట్ సిటీల రూపకల్పనలో కీలకమైన ఆధునిక సాంకేతికతలపై అధ్యాపకుల అవగాహన పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులకు పరిశోధనల వైపు మరింత ప్రోత్సాహించే అవకాశం ఉంటుందని తెలుపుతూ, ఈ కార్యక్రమానికి దేశంలోని 16 రాష్ట్రాల నుండి 137 కళాశాలలకు చెందిన 283 మంది అధ్యాపకులు హాజరైనట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ అండ్ ఆర్%ు%డి డైరెక్టర్ డా.కె.రవీంద్ర, ఈఈఈ విభాగాధిపతి డా.కె.చంద్రశేఖర్, కార్యక్రమ కన్వీనర్ డా.కె.రాధారాణి, కళాశాల వివిధ శాఖల విభాగాధిపతులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా పత్తి కొనుగోలు

**– కనీస మద్దతు ధర రూ.8110**



**తాడికొండ, మేజర్ న్యూస్:** తాడికొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా రైతులు వద్ద నుంచి మేలు రకమైన పత్తిని కొనుగోలు చేస్తున్నామని మార్కెటింగ్ కమిటీ కార్యదర్శి పి రజిని తెలియజేశారు. రైతు సీసీఐ సెంటర్లలో ప్రతి ఆమ్ముకొనుటకు ముందుగా ఆధార్ కార్డు పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్ తీసుకొని రైతు సేవ కేంద్రంలో ఉన్న వి ఏఏ ను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకొని స్లాట్ బుకింగ్ చేసుకోవాలని, అనంతరం తాము ఎంచుకున్న జిన్నింగ్ మిల్లుకు పత్తిని తెచ్చుకోవాలని ఆమె తెలియజేశారు. మేలు రకమైన బన్నీ, బ్రహ్మ,పొడవుపింజరకం ప్రతి ఒక క్వింటాకు ప్రభుత్వం రూ.8110 మద్దతు ధర ప్రకటించిందని, రైతు పత్తి నాణ్యతలో తేమశాతం 8 నుండి 12 శాతం వరకే ఉండవలెనని, గుడ్డి పత్తికాయలు రంగు మారిన, పురుగు పట్టిన, ముడుచుకుపోయిన పత్తి కాయలు వేరు చేసి శుభ్రమైన పత్తిని తీసుకువస్తే రైతుకు మేలైన రేటు పలుకుతుందని ఆమె తెలియజేశారు.

# విజ్ఞాన విహార యాత్రలో పాఠశాల విద్యార్థులు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** విజ్ఞాన విహారయాత్ర లోభాగంగా దుగ్గిరాల మండలంలోని రేవేంద్రపాడు గ్రామంలో గల జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పలు ప్రాంతాలను సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని 34 మంది బాలబాలికలు పాఠశాల ప్రధానోపాధ్యాయుల సూచనలు సహకారాలతో ఉండవల్లి గుహలు, సెక్రెటరీ ,అసెంబ్లీ, అమరావతి దేవాలయం, మ్యూజియం ,బుద్ధుని విగ్రహం లను సందర్శించారు. విజ్ఞాన విహార యాత్రలో వలన విద్యార్థులు పూర్వకాలం నాటి వస్తువుల గురించి వాటి విశిష్టత గురించి. . గైడ్ టీచర్స్ ద్వారా తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి. శ్రీనివాసరావు, శివకుమారి అనసూర్య దేవి, భారతీదేవి, వై. సరోజినీ ,బి. సరోజినీ ,బాల బాలికలు పాల్గొన్నారు.

# శ్రీ సుబ్రహ్మణ్య స్వామి షష్టి పర్వదిన వేడుకలను జయప్రదం చేయాలి

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలోని శ్రీ మణికంఠ అయ్యప్ప స్వామి ఆలయంలో ఈనెల 26వ తేదీన జరిగే శ్రీ సుబ్రహ్మణ్యస్వామి షష్టి పర్వదిన వేడుకలను జయప్రదం చేయాలని శ్రీ మణికంఠ అయ్యప్ప స్వామి దేవస్థానం తెలిపారు. శ్రీ సుబ్రహ్మణ్య స్వామి షష్టి పర్వదిన వేడుకలకు అయ్యప్ప స్వాములు, భవానీలు ,ఆంజనేయ స్వాములు, శివమాల ధరించిన స్వాములు ,బాల బిందెలు, పాల కావడిలతో ఉదయం 9 గంటలకు గ్రామంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం నుంచి ఊరేగింపుగా బయలుదేరి అయ్యప్ప స్వామి ఆలయంలో నిప్పులు మీదుగా నడిచి ముగ్గురు స్వాములకు పాలాభిషేకం చేయడం జరుగుతుందని తెలిపారు .పాలాభిషేకం అనంతరము. అన్నదాన కార్యక్రమం నిర్వహించబడునని, కావున దుగ్గిరాల మరియు పరిసర గ్రామ ప్రజలు సుబ్రహ్మణ్య స్వామి షష్టి పర్వదిన వేడుకలలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం




**తాటికొండ, మేజర్ న్యూస్:** డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్క విద్యార్థి నడుంబిగించాలని తాటికొండ సీఐ శివ అన్నారు. సోమవారం నాడు భగవాన్ శ్రీ సత్య సాయి బాబా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థిని విద్యార్థులు డ్రగ్స్ రహిత సమాజం కావాలని నినాదాలతో ర్యాలీ నిర్వహించగా, ఈ ర్యాలీలో సీఐ పాల్గొని ప్రతి ఒక్క విద్యార్థి సమాజంలో డ్రగ్స్ చేరకుండా చూసే బాధ్యత తీసుకోవాలని, నేటి యువత డ్రగ్స్ తీసుకోవడం ఫ్యాషన్ గా మారిందని,అటువంటి వాటికి దూరంగా ఉండి నవనిర్మాణ భారతదేశానికి విద్యార్థులు ఒక చేయి వేయాలని ఆయన అన్నారు. అనంతరం డ్రగ్స్ వద్దు ఆరోగ్యం ముద్దు అని నినాదాలతో తాడికొండ పురవీధులకుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలి

కొల్లిపర, మేజర్ న్యూస్ : గ్రామాల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమల్లో గ్రామ సచివాలయాల పాత్రపై డిప్యూటీ సీఈవో చొప్పర కృష్ణ మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తొలుత మండల కేంద్రమైన కొల్లిపర జిల్లా పరిషత్ పాఠశాల జరుగుతున్న ఆధార్ నమోదు పనితీరు పరిశీలించారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో జరుగుచున్న అభివృద్ధి కార్యక్రమాలు, శానిటేషన్, మంచినీటి సరఫరా పై పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. కొల్లిపర మండలంలో జరుగుచున్న ఆధార్ నమోదు ప్రత్యేక కేంద్రంపై శ్రద్ధ వహించి 100 శాతము నమోదు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సచివాలయ సిబ్బంది పాత్ర ఎంతో కీలకమైనదని ఆయన తెలిపారు. కార్యక్రమంలో తెనాలి డివిజన్ అభివృద్ధి అధికారి కె శ్రీదేవి గ్రామ సచివాలయాల కోఆర్డినేటర్ మోహన్ రెడ్డి ఎంపీడీవో విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కారం చేయకపోతే ఉద్యమిస్తాం

**– వీఆర్ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ బందగీ సాహెబ్**

**గురజాల మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా గురజాల డివిజన్ గ్రామ రెవెన్యూ సహాయకులు తమ సమస్యలు పరిష్కారం చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు గురజాల ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆర్డిఓ కార్యాలయాల వద్ద ఈరోజు వీఆర్ఏలు తమ నిరసనలు తెలుపుతున్నారు. ఈ నిరసన కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ బందగీ సాహెబ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్న వీఆర్ఏల సమస్య ఏ ఒక్కటి కూడా పరిష్కారం చేయలేదు. వీఆర్ఏలకు గత 8 సంవత్సరాలుగా జీతాలు పెరగలేదు అన్నారు. రాష్ట్రంలో మంత్రులు ముఖ్యమంత్రులు మారుతున్నారు గాని వీఆర్ఏల కష్టాలు సమస్యలు తీర్చేవారు కనిపించడం లేదన్నారు. వీఆర్ఏలతో అక్రమ డ్యూటీలు చేయిస్తున్నారని, జీతం బెత్తడు, బండ చాకిరి చేస్తున్నారని, వీఆర్ఏలు శ్రమ దోపిడికి గురవుతున్నారని, ప్రక్కన ఉన్న తెలంగాణ రాష్ట్రంలో వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేసి ప్రభుత్వ ఆదుకుంటుందన్నారు. ఇక్కడ మన రాష్ట్రంలో కూడా వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేయాలని, చదువుకున్న వీఆర్ఏలు ఎప్పటికైనా వీఆర్వో గా ప్రభుత్వం చేస్తుందని ఆశగా ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం మాత్రం ప్రమోషన్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం




వహిస్తుందన్నారు. ఏళ్ల తరబడి నామినీలుగా కనిపిస్తున్న వారిని వీఆర్ఏలుగా గుర్తించడం లేదన్నారు. ప్రమోషన్ కోసం ఎదురు చూస్తున్న వీఆర్ఏలకు వయోభారం పెరుగుతుందన్నారు. దళిత గిరిజన బడుగు బలహీన వర్గాలకు చెందిన వీఆర్ఏలను ఆకలి బాధల నుండి ప్రభుత్వం ఆదుకోవాలి. పెరిగిన ధరలకు అనుగుణంగా వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేయాలని , అటెండర్, నైట్ వాచ్మెన్ ప్రమోషన్ శాతాన్ని 70% కు పెంచాలని, అక్రమ డ్యూటీలను రద్దు చేయాలని కోరడమైనది. వీఆర్ఏల సమస్యలు పరిష్కారం చేయకపోతే విజయవాడ కేంద్రంగా ధర్నాలకు సిద్ధమవుతామని ప్రభుత్వానికి హెచ్చరించారు. గురజాల మండల అధ్యక్షులు హిమాం వలి మాట్లాడుతూ కనీస వేతనం అమలు చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి, వీఆర్ఏలు వేతనాలు పెంచుతామన్నా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వేతనాలు పెంచలేదన్నారు. తెలంగాణలో పే స్కేల్ అమలు చేయడంతో, వీఆర్ఏలకు, దాదాపు 20,000 పైగ వేతనాల అమలు అవుతున్నాయి అన్నారు. వేతనాలు పెంచకుండా, ఖాళీలు భర్తీ చేయకుండా, వీఆర్ఏలతో, నైట్ వాచ్మెన్ డ్యూటీలు, అటెండర్ డ్యూటీలు, డ్రైవింగ్ డ్యూటీలు, అక్రమంగా పనిచేస్తున్నారు అన్నారు. వాటిని తక్షణం రద్దు చేయాలన్నారు. వెల్దుర్తి మండల అధ్యక్షులు పాపారావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న వీఆర్వో రికార్డ్ అసిస్టెంట్ అటెండర్ నైట్ వాచ్మెన్ పోస్టులను వీఆర్ఏల చేత భర్తీ చేయాలి. ఎటువంటి నోటిఫికేషన్ ఇచ్చి వీఆర్ఏలకు అన్యాయం చేయరాదు అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల వీఆర్ఏ నాయకులు సైదా , నన్నేసాహెబ్, గురజాల డివిజన్ నాయకులు ఏడుకొండలు, దైవ సహాయం, సత్యవతి, పిడుగురాళ్ల మండల నాయకులు రాజారావు, నారాయణ, శ్రీనివాస్, దాచేపల్లి మండల నాయకులు బుడి సాహెబ్ , సతీష్ తదితర విఆర్ఏలు పాల్గొన్నారు.

# గత పాలకులు సాగును నిర్లక్ష్యం చేసి సొంత బాగుపై శ్రద్ధ పెట్టారు

## - రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు ప్రత్తిపాటి

**ఫుడ్ ప్రాసెసింగ్ విధానాలతో రైతులకు అధిక లాభాలు..**

**యడ్లపాడు (చిలకలూరిపేట) మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రిగా చంద్రబాబుఉన్నందునే సకాలంలో రైతుల ఉత్పత్తుల కొనుగోళ్లు, మద్దతు ధరల అమలు సాధ్యమైందని, నూతన సాగు విధానాలతో రాష్ట్ర వ్యవసాయరంగాన్ని దేశానికే ఆదర్శంగా నిలపాలన్న గట్టి పట్టుదలతో సీఎం ఉన్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సోమవారం ఆయన నాదెండ్ల మండలంలో కూటమిప్రభుత్వం నూతనంగా నిర్మించిన రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతుల ఇళ్లకు వెళ్లిన ప్రత్తిపాటి ముఖ్యమంత్రి రైతాంగానికి రాసిన లేఖతో పాటు, ప్రభుత్వం అమలుచేయాలనుకుంటున్న నూతన సాగువిధానాలు.. అందించే సబ్సిడీలు, ప్రోత్సాహకాలను వారికి తెలియచేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో రైతులు, గ్రామస్తుల్ని ఉద్దేశించి మాట్లాడారు. వేరుకు.. కాడకు, ఆలుగడ్డకు ఉల్లిగడ్డకు తేడా తెలియని గత పాలకుల అసమర్ధ పాలనతో రైతుఆత్మహత్యల్లో రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని, వారు తమ బాగోగులపై శ్రద్ధ పెట్టి, సాగును పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ప్రత్తిపాటి చెప్పారు. రాష్ట్ర రైతులకు మేలు జరిగి.. రాష్ట్ర వ్యవసాయరంగం దేశానికే ఆదర్శంగా నిలవాలంటే చంద్రబాబు నాయకత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. ఏ విధమైన వ్యాపారం చేస్తే లాభాలొస్తాయని ఆలోచించినట్టు.. వ్యవసాయంలో కూడా పరిస్థితులకు తగినట్టుగా ఏ పంట వేస్తే లాభాలు వస్తాయనే ఆలోచన రైతులు చేయాలన్నారు. పత్తి, మిరప, వంటి సాంప్రదాయ పంటల సాగుతో నష్టపోతున్న రైతాంగం, నూతన పైర్ల పెంపుపై ఆలోచన చేయాలన్నారు. గతంలో డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ పద్ధతిని రాష్ట్రంలోని కరువు ప్రాంత రైతాంగానికి పరిచయం చేసింది చంద్రబాబేనన్న ప్రత్తిపాటి, కొత్తదనాన్ని ప్రజలకు చేరువచేయడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారన్నారు. 2019-24 మధ్య చంద్రబాబును వద్దనుకున్నందుకు రైతాంగం ఎంత నష్టపోయిందో చూశామన్నారు.




వ్యవసాయం చేసిన వ్యక్తిగా రైతుల కష్టాలు..కన్నీళ్లు తనకు తెలుసన్న ప్రత్తిపాటి.. మారుతున్న కాలం.. ఆహారపు అలవాట్లకు అనుగుణంగా రైతులుకూడా కొత్త పంటల సాగువైపు మొగ్గుచూపాలన్నారు. సరికొత్త విధానాలతో కొత్తపంటల్ని సాగుచేస్తే దిగుబడి, లాభాలు రెండూ రైతుల సొంతమవుతాయన్నా రు. అలానే పండించే ఉత్పత్తుల్ని రైతులే సొంతంగా ఫుడ్ ప్రాసెసింగ్ చేయడం ద్వారా మరిన్ని లాభాలు పొందవచ్చన్నారు. రైతులు పండించే మిర్చిని స్పైసెస్ బోర్డు వారు పొడి చేసి మార్కెట్ చేస్తున్నారని, అలానే కొన్ని దేశాల్లో కూరగాయల్ని ప్రాసెస్ చేసి ఎక్కువ కాలం నిల్వ ఉండేలా చేస్తున్నారన్నారు. అటువంటి ప్రాసెసింగ్ వ్యవస్థను రాష్ట్ర రైతాంగానికి పరిచయం చేయాలన్న ఆలోచనలో ముఖ్యమంత్రి ఉన్నారని ప్రత్తిపాటి చెప్పారు. ప్రజల ఆహారపు అలవాట్లు మారాయన్న ప్రత్తిపాటి ... గతంలోబియ్యం తినేవారు ఇప్పుడు కొర్రలు, అరికెలు, రాగులు వంటివి తీసుకుంటున్నారన్నారు. అపరాలు, ఉద్యాన, కూరగాయల పంటల సాగుతో ఎక్కువ లాభాలు వస్తాయని, ఆ దిశగా రైతులు వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలన్నారు. రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా తమ ఇళ్లకు వచ్చే వ్యవసాయ సిబ్బంది సేవల్ని రైతాంగం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం సబ్సిడీపై అందించే శనగలను రైతులకు పంపిణీ చేసిన ప్రత్తిపాటి.. అనంతరం గ్రామరైతులతో ప్రత్యేకంగా మాట్లాడారు. టార్పాలిన్, సిల్పాలిన్ పట్టలు, తైవాన్ స్ప్రేయర్లు కావాలని, పత్తి కొనుగోళ్లలో జాప్యాన్ని నివారించాలని ఈ సందర్భంగా రైతులు ప్రత్తిపాటిని కోరారు. రైతులు కోరేవి వీలైనంత త్వరగా వారికి అందేలా చూడాలని, ఉన్నతాధికారులకు పరిస్థితులు వివరించి క్షేత్రస్థాయిలో ప్రతి రైతుకు మేలు జరిగేలా చూడాలని ఈ సందర్భంగా స్థానిక వ్యవసాయ అధికారులకు ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, సొసైటీ చైర్మన్ నల్లమోతు హరిబాబు, రైతు నాయకులు గుర్రం నాగపూర్ణ చంద్రరావు, యనమదల సూర్య నారాయణ, డిఏవో జగ్గారావు, అగ్రికల్చర్ అధికారులు, టీడీపీ నాయకులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఫిర్యాదుల పరిష్కారానికి కృషి

గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్: గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నందు సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో పాల్గొని జిల్లా ప్రజల నుండి వచ్చిన వివిధ ఫిర్యాదులను జిల్లా అదనపు ఎస్పీ(అడ్మిన్) రమణమూర్తి , ఇతర పోలీస్ అధికారులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ(అడ్మిన్) మాట్లాడుతూ ... ప్రజల ఫిర్యాదులు స్వీకరించి, సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్లో మాట్లాడి వచ్చిన సదరు సమస్యలపై త్వరితగతిన స్పందించి, నిర్ణీత గడువులోగా చట్ట పరమైన పరిష్కారం చూపాలని సూచించడం జరిగింది. ప్రజల అర్జీలు పునరావృతం కాకుండా, వచ్చిన ఫిర్యాదును పూర్తి స్థాయిలో విచారించి మొదటిసారే చట్ట పరిధిలో పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు, ఆర్థిక వివాదాలు, ఇతర పలు వ్యక్తిగత మరియు సామాజిక సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను అదనపు ఎస్పీ మరియు సంబంధిత పోలీసు అధికారులు స్వీకరించి, వాటిపై తగిన చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో అర్జీలు ఇవ్వడానికి వచ్చిన ప్రజలకు పోలీస్ సిబ్బంది ఫిర్యాదులు రాయడంలో



సహకరించారు. సీసీఎస్ డిఎస్పీ మధుసూదనరావు స్వయంగా బాధితుల వద్దకు వెళ్ళి వారి అర్జీలు స్వీకరించి, వారి ఫిర్యాదులు పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ శ్రీనివాస రెడ్డి, గుంటూరు ట్రాఫిక్ డిఎస్పీ బెల్లం శ్రీనివాసరావు, సీఐ బిలాలుద్దిన్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్ రద్దు కోరుతూ
# మున్సిపల్ కార్మికులు ర్యాలీ

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:** పట్టణంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్స వెంటనే రద్దు చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు బంగ్లా సెంటర్ నుండి అంబేద్కర్ బొమ్మ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం లేబర్ కోడ్స్ ప్రభూతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ తెలకపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం గత 13 సంవత్సరాలుగా అధికారంలోకి వచ్చి నప్పటినుండి కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని, దీనిలో భాగంగానే బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి కేవలం నాలుగు వేతన కోడ్లు తీసుకొచ్చిందని, దీనివలన పని గంటలు పెంపుదల, కార్మికుల సౌకర్యాలు నిర్వీరమయ్యే పరిస్థితి ఉందని, కార్పొరేటర్లు పెద్దపెద్ద బడా పెట్టుబడిదారులు కుబేర్లుగా మారటానికిమోడీ కార్మికుల శ్రమను తాకట్టు పెడుతుందనని, దీనివలన కార్మిక కుటుంబాలు ఆదాయాలు లేక రోడ్డున పడతాయని, ఈ దేశాభివృద్ధి కుంటుపటానికి దొహదపడుతుందని ఆయన ఎద్దవా చేశారు. 1885లో అమెరికా దేశంలోని చికాగో నగరంలో కార్మికులు వెట్టి చాకిరికి ,పనిబారానికి వ్యతిరేకంగా ఆరోజు తిరుగుబాటు చేసి , కార్మికులు ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించుకుందని ,అదేవిధంగా మహిళలకు ఓటు హక్కు, ఆస్తి హక్కు వచ్చేందనీ, ప్రతి కార్మికుడు స్వేచ్ఛగా జీవించటం స్వేచ్ఛగా పనిచేయటానికి పరిస్థితులు వచ్చాయని ,ఈరోజు మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ల సేవలో మునిగిపోయి, కార్మికుల వ్యతిరేక విధానాలను ఆలంబిస్తుందని, దీనిలో భాగంగానే లేబర్ కోడ్స్ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి తెస్తుందని, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా మోడీకి దాసోహమై అవే విధానాలను రాష్ట్రంలో అమలు చేస్తుందని, కార్మికుల హక్కులను కాలరాస్తుందని ఆయన విమర్శించారు. 8 గంటల పని విధానం బదులుగా 12 గంటలు, 13 గంటలు పని చేయించాలని చట్టాలు సవరణ చేస్తుందని, రాత్రివేళ మహిళలు పని చేయించుకోవచ్చుని, చట్టాలని తెస్తుందని ఈ చట్టాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం మరల పోరాటానికి సిద్ధపడకు తప్పదని , భవిష్యత్తులో కార్మిక విధానాలు అమలు చేయకపోతే మరింత ఈ ఉధృతంగా పోరాటాలు అమలు చేయాల్సి వస్తుందని ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ పారిశుద్ధ కార్మికులు,సి.ఐ.టి.యూ.నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




# రైతులకు వ్యవసాయంలో అవగాహన కల్పించేందుకు అన్నదాత సుఖీభవ



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్:** వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు, రైతుల జీవితాలకు కొత్త దిశనిచ్చేందుకు వ్యవసాయంలో పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు అన్నదాత సుఖీభవ ఇంటింటి ప్రచారంలో భాగంగా నిర్వహిస్తున్న వినూత్న కార్యక్రమమే రైతన్నా మీకోసం. రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల మండలం వీరాపురం గ్రామంలో రైతన్నా! మీకోసం... కార్యక్రమం నిర్వహించారు. గ్రామం నందు ఇంటింటికి తిరిగి రైతులకు కరపత్రాలను అందించి వ్యవసాయంలో పంచ సూత్రాల అమలు గురించి ఎమ్మెల్యే యరపతినేని రైతులకు వివరించడం జరిగింది. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ..వీరాపురం గ్రామం నియోజక వర్గంలోని అన్ని గ్రామాలలో కన్నా ఎక్కువ విస్తీర్ణంలో, అధిక దిగుబడిని సాధించడంలో ముందుండే గ్రామం కనుక రైతన్న!మీకోసం.. కార్యక్రమాన్ని ఇక్కడ నుండి ప్రారంభించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విశాఖ సదస్సు ద్వారా రూ.14 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను తీసుకొని వచ్చి వేలాదిమందికి ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరిగిందన్నారు. ఇది కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. ఆంధ్ర రాష్ట్రం వ్యవసాయ ఆధారిత రాష్ట్రం, అన్ని గ్రామాలలో వ్యవసాయం జీవనాధారం కాబట్టి వ్యవసాయాన్ని లాభసాటిగా చేయటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదు అని మాటల్లో కాకుండా చేతల్లో చూపించడమే ప్రభుత్వ ధ్యేయంఅన్నారు. గురజాల నియోజకవర్గం నుండి వందమంది ఔత్సాహిక, అధిక దిగుబడులు సాధిస్తున్న రైతులను తెలంగాణ రాష్ట్రం తీసుకొని వెళ్లి అక్కడ వారు సాధిస్తున్నటువంటి అధిక దిగుబడులను ఒక నమూనాగా తీసుకొని నియోజకవర్గంలో ఆచరణలో పెట్టి రైతాంగం అధిక దిగుబడులు సాధించేందుకు ప్రణాళికరూపొందిస్తున్నామన్నారు. ఎక్కువగా పకృతి మీద ఆధారపడి వ్యవసాయం చేస్తున్నామన్నారు. ప్రకృతి ఎలా ఉన్నా వ్యవసాయం లాభసాటిగా ఉండాలన్నదే ప్రభుత్వ%శీ%, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన అన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మొక్కుబడి కార్యక్రమాలు గా కాకుండా ప్రభుత్వం ఉద్దేశించిన లక్ష్యాన్ని ముందుకు తీసుకుని వెళ్లే మంచి ఉద్దేశంతో అధికారులు రైతులు కలిసి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు కళ్ళం రాజశేఖర రెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ తురక వీరస్వామి, ఉన్న నాగ మల్లికార్జునరావు, సయ్యద్ అమీర్ అలీ, ఏడిఏ శ్రీకృష్ణదేవరాయలు, ఏవో సంధ్యారాణి, ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## - జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సూరజ్





### అర్జీలను పరిష్కరించక పోతే కఠిన చర్యలు తప్పవు

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట లోని కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సూరజ్ అర్జీలను స్వీకరించారు. జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సూరజ్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మురళి ఆర్డీఓలు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ప్రజల నుంచి 122 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతగా పరిష్కరించడం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలకు సంబంధించిన ఆడిట్ ను జిల్లా అధికారులు ప్రాధాన్యతగా పూర్తి చేయాలని ఇందులో నాణ్యత బాగుండాలన్నారు. ఆర్డీఓలు జిల్లా అధికారులు ప్రతివారం తనిఖీలు నిర్వహించాలని ఆయా మండలాలకు వెళ్ళినప్పుడు గ్రీవెన్స్ జాబితా సిద్ధంగా ఉంచాలని అధికారులకు చెప్పాలన్నారు. ఆర్డీవోలు జిల్లా అధికారులు ఒకటి రెండు అర్జీలను స్వయంగా తనిఖీ చేయాలన్నారు. దీని ద్వారా గ్రీవెన్స్ నాణ్యత తెలుసుకుని ఫీడ్ బ్యాక్ అందించాలని యాదృచ్ఛి కంగా తనిఖీలు



నిర్వహించాలన్నారు. క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసినప్పుడు అర్జీల పరిష్కారంలో నాణ్యత సరిగా లేదని తెలుసుకోవడం జరిగిందని ఆర్డీవోలు జిల్లా అధికారులు అర్జీల పరిష్కారంలో నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. తహసిల్దార్ లు వారి దగ్గరికి వచ్చిన గ్రీవెన్స్ సరైన విధంగా పరిష్కరించారా అనేది చూడాలన్నారు. అర్జీలను పరిష్కరించాల్సిన బాధ్యత క్షేత్రస్థాయి అధికారులపై ఉందన్నారు. నాణ్యతగా అర్జీలను పరిష్కరించక పోతే కఠిన చర్యలు తీసుకునేందుకు వెనకాడమ న్నారు. అర్జీల పరిష్కారంలో నాణ్యత మరింత పెంచాలని కింది స్థాయిలో కొన్ని లోపాలు ఉన్నాయని వాటిని సరిదిద్దుకోవాలన్నారు. తహసిల్దార్లు ఎంపీడీవోలు క్షేత్రస్థాయి అధికారులు కలెక్టరేట్ నుంచి ఏ అర్జీ వచ్చినా వ్యక్తిగతంగా పరిశీలన చేసి పరిష్కరించాలని వ్యక్తిగతంగా పరిశీలనకు వెళ్లకుండా ఉంటే చర్యలు తీసుకుంటామ న్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బందికి అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని అధికారులు తెలియజేయాలన్నారు. విఐపి, ప్రజా ప్రతినిధులు ఇచ్చిన రిఫరెన్స్ లను పెండింగ్ లేకుండా పరిష్కరిం చాల్సినవి వెంటనే పరిష్కరించాలన్నారు. జిల్లా అధికారులకు ఈ ఆఫీస్ ద్వారా తపాల్ లను పంపించడం జరుగుతోందని రోజువారీగా వాటిని చూసుకొని వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టి జె పి ఎస్ లో మెగా స్పోర్ట్స్ మీట్




**గుంటూరు మేజర్ న్యూస్ :** స్టానిక టి జె పి ఎస్ కళాశాల లో "మెగా స్పోర్ట్స్ మీట్ - 2025" ఘనంగా నిర్వహిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండంట్ కె వి బ్రహ్మం తెలియచేశారు. కార్యక్రమం లో ఈరోజు స్పోర్ట్స్ మీట్ బ్రోచర్ ని కె వి బ్రహ్మం, ట్రెజరర్ శ్రీ వి కృష్ణానంద్, పి జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ అనితా దేవి, ప్రిన్సిపాల్ డాక్టర్ కామేశ్వర శాస్త్రి, కోచ్ ఆర్ శివాజీ, వ్యాయామ అధ్యాపకులు వాసుదేవర రావు చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. పాఠశాల మరియు జూనియర్ కళాశాల విభాగం లో విద్యార్థులకు బాలుర, బాలికలకు ప్రత్యేకంగా ఆటల పోటీలు నిర్వహిస్తామని, ఈ పోటీలు డిసెంబర్ 11,12 వ తేదీలలో కళాశాల క్రీడా ప్రాంగణంలో జరుగుతాయని అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వర శాస్త్రి మాట్లాడుతూ బాలురకు, బాలికల కు వాలీబాల్, కబడ్డీ,ఖో ఖో, అతేలిటిక్స్, టేబుల్ టెన్నిస్, షటిల్, వెయిట్ లిఫ్టింగ్, చెస్, క్యారెమ్స్ వంటి పోటీలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ పోటీలలో పాల్గొనే వాళ్ళు తప్పనిసరిగా సంబంధించిన పాఠశాల లేదా కళాశాల నుండి గుర్తింపు కార్డ్ తీసుకుని రావాలి, ఎవరి క్రీడకు సంబంధించి వారి క్రీడా కిట్టు, యూనిఫామ్ వాళ్లే తెచ్చుకోవాలి. క్రీడా కారుల డేటా బర్త్ సర్టిఫికెట్స్ తెచ్చుకోవాలి, అతెలేటిక్స్ లో ప్రథమ గోల్డ్, ద్వితీయ సిల్వర్, తృతీయ బ్రాంజ్ మెడల్స్, అంతే కాకుండా ఛాంపియన్ షిప్, గేమ్స్ లలో విన్నర్స్ మరియు రన్నర్స్ షీల్డ్స్ ఇవ్వడమే కాకుండా పార్టిసిపేట్ చేసిన అందరి కీ సర్టిఫికెట్స్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఇతర వివరాలకు కళాశాల వ్యాయామ అధ్యాపకులు కె వాసుదేవర రావు 80008314907, ఆర్ శివాజీ, అతెలిటిక్స్ కోచ్ 9849703144 నంబర్లకు సంప్రదించాలి అన్నారు.

# రూరల్ సీఐగా నాయూబ్ రసూల్ బాధ్యతల స్వీకరణ



**తెనాలి మేజర్ న్యూస్ :** తెనాలి రూరల్ సీఐగా షేక్ నాయూబ్ రసూల్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. 2007 బ్యాచ్ కు చెందిన ఆయన గతం లో గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో ఎస్ఐగా పనిచేశారు. ప్రస్తుతం బాపట్ల జిల్లా ఐటీ విభాగంలో పనిచేస్తూ బదిలీపై తెనాలి రూరల్ కార్యాలయంలో బాధ్యతలు సేకరించారు. ఇప్పటి. అరకు రూరల్ సీఐగా పనిచేసిన ఉమేష్ రేంజ్ విఆర్ కు బదిలీ అయ్యారు. రూరల్ సీఐ ఉమేష్ బదిలీ అర్థాంతరంగా జరగడంతో చర్చనీయాంశంగా మారింది.

# ఆవాసాల నడుమ సెల్ టవర్ నిర్మాణం వద్దు

## గ్రీవెన్స్ లో అధికారులకు వినతి పత్రం అందించిన స్థానికులు



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** పెదకూరపాడు పాలకేంద్రం సమీపంలో ని డోర్ నెం 10-112లో ఆవాసాల నడుమ ప్రైవేటు సెల్ టవర్ నిర్మాణ పనులను తక్షణం నిలిపివేయాలంటూ గృహస్థులు ఆందోళన చేపట్టారు. సోమవారం తహశీల్దారు ధనలక్ష్మి, ఎంపీడీఓ సాయిలీలను కలసి టవర్ నిర్మాణ పనులను అడ్డుకోవాలంటూ వినతిపత్రం అదించారు. స్థానికంగా తమ అభిప్రాయాలను లెక్కచేయకుండా సెల్ టవర్ నిర్మాణానికి ఇండస్ టవర్స్ లిమిటెడ్ కంపెనీకి పంచాయతీ అనుమతి ఇవ్వడం సరికాదని. జనవాసాల నడుమ, పాఠశాల, కళాశాలలతోపాటూ క్రైస్తవ ప్రార్థన మందిరము సమీపంలో టవర్ నిర్మాణంతో రేడియేషన్ ప్రభావం ఎక్కువగా ఉండి ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రమాదం చూపే అవకాశం ఉందని తక్షణం టవర్ నిర్మాణ పనులను నిలిపివేసి జనావాసాలకు దూరంగా నిర్మాణం చేపట్టేలా చర్యలు చేపట్టాలంటూ వినతిపత్రంలో పేర్కొన్నారు. గ్రామస్థులు నెలకుదిటి గిరిప్రసాద్, చెన్నుపాటి బుల్లిబాబు, తుమాటి బసవయ్య, చలపతిరావు, రవి, కూరపాటి సుబ్బారావు తదితరులు వినతిపత్రం అందించిన వారిలో ఉన్నారు.

# మహిళల ఆరోగ్య సంరక్షణ ప్రభుత్వ ధ్యేయం

## - ఎమ్మెల్యే బూర్ల



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని 41డివిజన్ స్వర్ణ భారతి నగర్ ఎస్టి కాలనీ కమ్యూనిటీ హాల్ నందు మెప్మా ఆధ్వర్యంలో, నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ సహకారంతో నిర్వహించిన సఖీ-సురక్ష మెడికల్ హెల్త్ స్క్రీనింగ్ క్యాంపు ను ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డా బూర్ల రామాంజనేయులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు 'ఆరోగ్య ఆంధ్రప్రదేశ్' లక్ష్యం దిశగా మెప్మా ఆధ్వర్యంలో నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ స హకారంతో ఈ వైద్య ప్రైవేటు లిమిటెడ్ భాగస్వామ్యంతో "సఖి సురక్ష" కార్యక్రమం మహిళల ఆరోగ్యానికి, సురక్ష కవచం నిర్వహించడం జరుగుతుంది. మహిళల ఆరోగ్యం కుటుంబ శ్రేయస్సు స్వయం సహాయక సంఘాల మహిళల శారీరక, మానసిక, పోషకాహార ఆరోగ్యాన్ని కాపాడి వారి ఆర్థిక సుస్థిరత సాధించడమే సురక్ష కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం. 35 సంవత్సరాలు పైబడిన సాయం సహాయక గ్రూపు మహిళలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు, ఒక సంవత్సరంలో ఒక లక్ష మందికి పైగా మహిళలకు పరీక్షలు, ఆధునిక యంత్ర సామాగ్రితో ఇంటి వద్దనే హెల్త్ స్క్రీనింగ్, ఆరోగ్య అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సిఫార్సులు మరియు సేవలు, ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులతో అనుసంధానం వంటి లక్ష్యాలు. ఇందులో భాగంగా దీర్ఘకాలిక వ్యాధులు రక్తపోటు, మధుమేహం, థైరాయిడ్, కొలెస్ట్రాల్ గుండె జబ్బుల ప్రమాదం, రొమ్ము, గర్భాశయం, నోటి క్యాన్సర్ గుర్తింపు, పక్కనే ఉన్నత విటమిన్ లోపం ప్రోటీన్ లోపం వంటి పరీక్షలు చేయబడతాయి. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కింద ప్రత్యేక ఆరోగ్య కార్డు, 5 లక్షల వరకు ఆరోగ్య భీమా కవరేజ్ లభిస్తాయి. కార్యక్రమంలో మెప్మా అధికారులు, వైద్య సిబ్బంది, కార్పొరేటర్లు, కూటమి నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ జెండా ఆవిష్కరణ




**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద యుటిఎఫ్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు జెండా ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కళాధర్, జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్థిక కార్యదర్శి ఎండి గయాసు దౌవుల జిల్లా కార్యదర్శి సాంబశివరావు, మండల శాఖ అధ్యక్షులు కే.కామాక్షి, ప్రధాన కార్యదర్శి బి.చలపతిరావు, ఆర్.వి.ప్రసాద్, ఎండి.హుస్సేన్, హరి, లక్ష్మీకుమారి, సంజీవరావు, కరీముల్లా, ధనుంజయ, గోపీనాథ్, ప్రభాకర్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణ కమిటీలను పటిష్ఠం చేద్దాం




**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** పెదకూరపాడు మండలంలోని 75 తాళ్లూరు సచివాలయంలో బాలల హక్కుల పరిరక్షణ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సమస్త సిబ్బంది తండు లక్ష్మణ్ అధ్యక్షత వహించారు. కమిటీలు పటిష్టంగా పనిచేయాలన్నారు. బాల్యం పిల్లల హక్కు పిల్లలు ఉండే చోటు పాఠశాలలు, పిల్లలపై పని భారం వద్దే వద్దన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గుడ్ షెఫర్డ్ సంస్థ మిషన్ డెవలప్మెంట్ ఆఫీసర్ సంజయ్ బరాయి మాట్లాడుతూ ప్రభుత్వం మరియు స్వచ్ఛత సంస్థలు కలిసి బాలల హక్కులు కాపాడాలి ఇద్దరి సమన్వయంతో బాల్య వివాహాలు గాని బాల కార్మిక వ్యవస్థను గాని నిర్మూలించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ సిస్టర్ యాంటో మాట్లాడుతూ అమరావతి పెదకూరపాడు క్రోసూరు తాడికొండ మండలాల్లో గ్రామస్థాయిలో బాల పార్లమెంట్ ఏర్పాటు చేసి పిల్లలకు చిన్నప్ప టి నుంచే నాయకత్వ లక్షణాలు కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు చెడు అలవాట్ల కు దూరంగా ఉండేందుకు బాలల సంఘాలు ఏర్పాటు చేసి పిల్లలకు ఎలక్షన్ జరిపించి మినిస్టర్స్ గా ఎన్నుకొని వారి చేత ఆ పార్లమెంటును సక్రమంగా జరిగే విధంగా వాళ్లకు కావాల్సిన శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి ముందు కు నడిపించడం జరుగుతుంది. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అనే విధంగా ఒక పార్లమెంట్ ని ఏర్పాటుచేసి వారి భవిష్యత్తుకి ఒక దిశ నిర్దేశం చేయడం జరుగుతుందన్నారు అందుకే ఈ బాలల హక్కుల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేసి పిల్లలందరూ బడికి వెళ్లే విధంగా బాల్య వివాహాలు నిర్మూలించే విధంగా ఈ కమిటీలు ఉపయోగపడుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో బాబు, సిస్టర్ స్మిత, పవన్ కుమార్, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్ ఆశ వర్కర్స్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యస్ జి యాఫ్ కబడ్డీ కి వాగ్దేవి జూ. కళాశాల విద్యార్థి



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నవంబర్ 19 వ తేదిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉల్లిపాలెం లో అండర్ 17 యస్ జి యాఫ్ కబడ్డీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా సెలక్షన్లలో వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు మొత్తం 6 గురు ప్రాతినిధ్యం వహించగా అందులో నక్కా అనిల్ కుమార్ గొప్ప ప్రతిభ కనబరచి గుంటూరు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తాడని కళాశాల ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావు తెలిపారు. ఎంపిక అయిన విద్యార్థి ఈ నెల 21, 22, 23 తేదీలలో కర్నూలులో జరుగబోయే స్టేట్ మీటికి గుంటూరు జిల్లా జట్టు తరుపున ప్రాతినిధ్యం వహిస్తారని కళాశాల సెక్రటరి అండ్ కరస్పాడెంట్ రాయల శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల డైరక్టర్స్ కాట్ల రామ కోటేశ్వరరావు, కపిలవాయి రాజేంద్ర ప్రసాద్, పాశం కృష్ణారావు, పి.వి.అచ్యుతరావు మరియు ఫిజికల్ డైరక్టర్ రాయల ఆంజనేయులు విద్యార్థులను అభినందించారు.


# అక్రమ కట్టడాన్ని అడ్డుకున్న టౌన్ ప్లానింగ్ అధికారులు



**తెనాలి మేజర్ న్యూస్ :** అక్రమ కట్టాడ నిర్మాణాన్ని మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు సోమవారం అడ్డుకున్నారు. స్థానిక గౌతమ్ గ్రాండ్ హోటల్ వెనుక భాగంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న కట్టడాన్ని టౌన్ ప్లానింగ్ అధికారి సాంబశివరావు తమ సిబ్బందితో కలిసి అడ్డుకున్నారు. పనులను నిలిపివేయించి సెంట్రింగ్ సామాగ్రి ని తొలగించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణ పనులు చేపట్టవద్దని హెచ్చరించారు.

## నాయీబ్రాహ్మణుల సంక్షేమం,అభివృద్ధి టీడీపి తోనే సాధ్యం

### - మద్దిరాల గంగాధర్




పెదకూరపాడు మేజర్ న్యూస్ : నాయీబ్రాహ్మణుల సంక్షేమం, అభివృద్ధి తెలుగుదేశం ప్రభుత్వంతో సాధ్యం అని రాష్ట్ర నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ మరియు మరియుడెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిరాల గంగాధర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలోని కాంప్లెక్సుల్లో నాయీ బ్రాహ్మణులకు ప్రత్యేక షాపుల కేటాయింపు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల నాయీబ్రాహ్మణ సామాజికవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. 1996లో జారీ చేసిన GO-13 ప్రకారం కలెక్టర్లు, మున్సిపల్ అధికారులు, కార్పొరేషన్ కమిషనర్లు అందరూ ఈ నిబంధనలను పాటించి నాయీ బ్రాహ్మణులకు షాపులు కేటాయించాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు.నాయీబ్రాహ్మణుల సంక్షేమం, అభివృద్ధికి తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.కూటమి ప్రభుత్వం నాయీబ్రాహ్మణ మ్యానిఫెస్టోలో తెలిపిన విధంగా సెలూన్ షాపులు ఉన్న ప్రతి ఒక్క నాయిబ్రాహ్మణులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తుందన్నారు. నాయిబ్రాహ్మణులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ కి 150 కోట్లు నిధులు కేటాయించారు.నాయిబ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన వారిని ప్రతీ దేవాలయ ట్రస్ట్ బోర్డులో సభ్యులుగా నియమించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఆదరణ పథకం 3 క్రింద కేటాయించిన 1000కోట్ల బడ్జెట్లో నాయిబ్రాహ్మణులకు వృత్తిపరమైన పనిముట్లు అందించడం జరుగుతుందని అన్నారు.నాయిబ్రాహ్మణుల మ్యానిఫెస్టోలో ఇచ్చిన అన్ని హామీలను కూటమి ప్రభుత్వం, మన అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు గారు అమలు చేస్తారని అన్నారు.

## మండలంలో రైతన్న మీకోసం



తెనాలి మేజర్ న్యూస్ : తెనాలి మండలంలోని అంగలకుదురు గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అధికారుల బృందం తహసీల్దార్ కె వి గోపాలకృష్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి. దీప్తి, మండల వ్యవసాయాధికారి కె. సుధీర్ బాబు, ఉద్యానవన అధికారి యు. శ్రీ నిత్య, అంగలకుదురు గ్రామము సర్పంచ్ ఉసవరపు రాజ్యలక్ష్మి బృందం పర్యటించారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ గోపాలకృష్ణ మాట్లాడుతూ రాబోయే ఐదేళ్లలో రైతులను రాజులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూపొందించిన ఐదు విధానాలను ప్రతి రైతు దాకా తీసుకెళ్లే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మండల వ్యవసాయ అధికారి సుధీర్ బాబు మాట్లాడుతూ ఈ నెల 24 నుంచి 29 వరకు వ్యవసాయ అనుబంధ శాఖల సిబ్బంది మండలం లోని అన్ని గ్రామాల్లోని ప్రతి రైతును ప్రత్యక్షంగా కలిసి అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. నీటి భద్రత, డిజిటల్ వ్యవసాయం, ఆధునిక సాంకేతికత, సమగ్ర మార్కెటింగ్, పంటల లాభదాయకతపై రైతులకు వివరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ శాఖ, సొసైటీ సీఈవో సూర్యదేవర రంగారావు, కడియాల నంద కిషోర్, రైతులు కొల్లూరు శ్రీధర్, ఏ. వెంకట గిరి, శ్రీనివాస్, ఉన్నవ శేషబాబు పాల్గొన్నారు.

## హాస్పిటల్స్ క్రికెట్ లీగ్ ను ప్రారంభించిన

### ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు




నరసరావుపేట మేజర్ న్యూస్ : నరసరావుపేట పట్టణంలోని వల్లపుచెరువు సమీపంలో సోమవారం హాస్పిటల్స్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ను ఘనంగా ప్రారంభించారు. శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా హాజరై టోర్నీని ప్రారంభించి, ఆటగాళ్లకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రారంభోత్సవం అనంతరం ఎమ్మెల్యే అరవింద బాబు క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడి ఆటలో పాల్గొన్న యువకులను ఉత్సాహపరి చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల ద్వారా యువతలో ఆరోగ్యం, ఐక్యత, క్రమశిక్షణ పెంపొందుతాయని అందుకే ప్రభుత్వం క్రీడల ప్రోత్సాహానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందని తెలిపారు. టోర్నమెంట్ లో నరసరావుపేట పరిసర ప్రాంతాల నుంచి పలు జట్లు పోటీ పడనున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు, స్థానిక వైద్యులు, ఆసుపత్రి యాజమాన్యాల ప్రతినిధులు, పలువురు క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియంలో శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు







నరసరావుపేట మేజర్ న్యూస్ : నరసరావుపేటలోని సత్తెనపల్లి రోడ్డులో ఉన్న స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాద్ రావు క్రీడా ప్రాంగణంలో సోమవారం నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బందితోపాటు ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ నెల 30వ తేదీ నుంచి ప్రారంభం కానున్న 69వ రాష్ట్ర స్థాయి అండర్-17 బాలుర, బాలికల ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీల ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు స్టేడియంను పరిశీలించి, అన్ని సౌకర్యాలను తనిఖీ చేశారు. గ్రౌండ్ స్థితిగతులు మార్కింగ్ గ్రాస్ క్వాలిటీ డ్రెస్సింగ్ రూమ్స్ దర్శకుల గ్యాలరీ తదితర అంశాలను స్వయంగా పరిశీలించారు. అనంతరం అధికారులతో చర్చించి పోటీలు సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలోనే సోమవారం శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. స్టేడియంలో స్వయంగా చీపురు పట్టి పరిసరాలను శుభ్రం చేశారు. మున్సిపాలిటీ కార్మిక సిబ్బందితో పాటు తాను కూడా ఒక సాధారణ కార్మికుని లాగా పాల్గొని శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. క్రీడాకారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు క్రీడా ప్రాంగణాన్ని పూర్తిగా శుభ్రం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడా అధికారులు, స్థానిక నాయకులు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## సిఐటి యు గుంటూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా బి లక్ష్మణరావు దండ లక్ష్మీనారాయణ ఏకగ్రీవంగా ఎన్నిక

### - జిల్లా 11వ మహాసభలో పలు తీర్మానాలు ఆమోదం





మంగళగిరి మేజర్ న్యూస్ : సిఐటియు గుంటూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా బి లక్ష్మణరావు, దండ లక్ష్మీనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 16 మంది ఆఫీస్ బేరర్స్ గా, మొత్తం 76 మంది తో జిల్లా కమిటీ ని తాడేపల్లిలో జరిగిన సిఐటియు 11వ మహాసభ చివరి రోజుఅయిన ఆదివారం ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా మహాసభ పలు తీర్మానా లను ఆమోదించింది. ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరి ంచాలని వేముల దుర్గారావు తీర్మానం ప్రవేశపెట్టారు. ఫ్యాక్టరీ లాకౌట్ తో వందల మంది కార్మికులు చనిపోయిన, అనేక ప్రభుత్వాలు మారిన కార్మికుల సమస్య పరిష్కారానికి నోచ్కోలేదని తీర్మానం పేర్కొంది. కూటమి ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించి తమ చిత్త శుద్ధిని నిరూపించుకోవాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, కార్మికులు ఉద్యోగులు పై పెంచిన పనిగంటలు తగ్గించాలని, కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన 13 గంటల పని దినం తీర్మానం రద్దు చేయాలని, 8 గంటలు పని విధానాన్ని కొనసాగించాలని, మహిళలకు రాత్రిపూట డ్యూటీలు రద్దు చేయాలని ఎస్ఎస్ చంగయ్య, బి ముత్యాలరావు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మహాసభ ఆమోదించింది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చిన చట్టాన్ని రద్దు చేయాలని, పార్లమెంట్లో మద్దతిచ్చిన వైసిపి, టిడిపి వైఖరిని ఖండించాలని ఎం భాగ్యరాజ్ మరో తీర్మానం ప్రవేశపెట్టారు. లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ వామపక్ష ఎంపీలు పనితీరును అభినందిస్తూ మరో తీర్మానం ప్రవేశపెటా్టరు. కార్మికులు, ఉద్యోగులు, స్కీమ్ వర్కర్లు పై వేధింపులాపాలని ఏం బాలాజీ తీర్మానం ప్రవేశపెట్టారు. రాజధా ని ప్రాంతంలో స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సిఐటియు రాజ ధాని అధ్యక్షులు ఎం రవి తీర్మానం ప్రవేశ పెట్టారు. భావన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పునరుద్ధరించాల ని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, పెండింగ్ క్లెయిమ్ లు పరిష్కరించాలని, బోర్డు నిధులను ప్రభుత్వం వాడుకో రాదని, స్కీం వర్కర్లకు వర్కర్లకు వేతనాలు పెంచాలని, రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, జీవో నెంబర్ 21 రద్దు చేయాలని, ఆటో డ్రైవర్ల అందరికీ ప్రభుత్వం రూ25000 ఇవ్వాలని, ప్రైవేటు కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానం రద్దు చేయాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, కార్మికులందరికీ ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా ఉద్యోగులు, కార్మికులకు పిఆర్సి చెల్లించాలని, కనీస వేతనం రూ26000 ఇవ్వాలని, పంచాయతీ కార్మికుల సమస్యను పరిష్కరించాలని, ఆశ లక్ష్మి, ఎన్ శివాజీ, బుజ్జి బాబు, పి శ్రీనివాసరావు, నాగ బ్రహ్మాచారి, చింతల శ్రీనివాసరావు తదితరులు ప్రవేశపెట్టిన తీర్మానాలను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత డెంటల్ క్యాంప్







నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ : నరసరావుపేట స్థానిక మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎండి డెంటల్ హాస్పిటల్ డాక్టర్ సయ్యద్ రహమతుల్లా డాక్టర్ జబ్బీ ఇమాంబిలా సౌజన్యంతో నరసరావుపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత దంత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి రోటరీ ఇంటర్నేష నల్ శ్రీ వన్ ఫైవ్ జీరో పి.డి.జి తాళ్ల రాజశేఖర్ రెడ్డి, రోటరీ క్లబ్ అధ్యక్షులు షేక్ కరీం మొహిద్దీన్, రోటరీ క్లబ్ డైరెక్టర్లు ఎస్.కె. జిలాని మాలిక్, మేళ్లచెరువు సుమిత్ర కుమార్, మురారి శెట్టి వెంకటేశ్వరరావు, లింగ ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యా యులు రవికాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరు హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దంత సంరక్షణకు ప్రతిరోజు ఉదయం సాయంత్రం బ్రష్ చేయాలని ఏదైనా పదార్థం తిన్న తర్వాత నోరు పుక్కిలించాలని స్వీట్స్, చాక్లెట్స్, కూల్ డ్రింక్స్, చిరుతిండ్లు, జంక్ ఫుడ్స్ కు దూరంగా ఉండాలని పాఠశాలలో చదువుతున్న 640 మంది విద్యార్థులకు షుమారు 600 మంది విద్యార్థులు ఈ దంత మెడికల్ క్యాంప్ కు రావటం జరిగిందని ఆయా క్లినిక్‌లలో దంత చికిత్సల ఖర్చు విపరీతంగా పెరిగిందని ఒక్క రూపాయి ఖర్చు లేకుండా దంత సమస్యలు ఉన్న విద్యార్థులకు ఉచితంగా మందులు, మౌత్ వాష్, టూత్ పేస్టులు ఇవ్వడం జరిగిందన్నారు. ఇలాంటి డెంటల్ క్యాంప్‌ల ను రోటరీ క్లబ్ ద్వారా పాఠశాలలో నిర్వహించటం అభినందనీయం అన్నారు.

## లేబర్ కోడ్ కాపీలు దగ్ధం




మంగళగిరి మేజర్ న్యూస్ : బ్రిటిష్ వాడిపై పోరాడి, కార్మిక వర్గం ప్రాణ తర్పణం చేసి సాధించుకున్న కార్మిక చట్టాలు స్థానంలో దుర్మార్గమైన 4 లేబర్ కోడ్ లను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రద్దు చేయాలని ఆదివారం రాత్రి తాడేపల్లిలోనే బోసు బొమ్మ సెంటర్లో కాపీలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర సింగ రావు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు ప్రజా సంపదను దోచిపెట్టడానికి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని విమర్శించారు. ప్రైవేటు పెట్టుబడిదారులకు కార్మికుల శ్రమ సంపదను దోచి పెట్టేందుకు రోజుకు 14 గంటలు పని చేయమంటున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలోని కూటం ప్రభుత్వం కూడా బిజెపి విధానాలకు తందానా తానా అంటుందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి లు డి రమాదేవి, ఉమామహేశ్వరరావు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి లక్ష్మణరావు, దండ లక్ష్మీనారాయణ, వేముల దుర్గారావు, గురునా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన రైతన్నా! మీ కోసం

- సమర్ధమైన నీటి నిర్వహణతోనే అధిక దిగుబడులు
- 2047 నాటికి రూ. 308 కోట్లు ఆర్థిక వ్యవస్థతో రాష్ట్ర అభివృద్ధి లక్ష్యం
- కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారీయా




**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** రైతన్నా! మీ కోసం కార్యక్రమం జిల్లాలో సోమవారం ప్రారంభం అయింది. జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారీయా గుంటూరు మండలం చిన పలకలూరు లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడారు. వ్యవసాయం, ఉద్యాన, పశు సంవర్ధక, మత్స్యరంగాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపిస్తోందన్నారు. 2047 నాటికి రాష్ట్రంలో రూ. 308 కోట్లు ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాల్లో సగటున సంవత్సరానికి 15 శాతం వృద్ధిరేటు సాధించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తెలిపారు. సమర్ధమైన నీటి నిర్వహణతో అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు. మారుతున్న ఆహార అలవాట్లకు అనుగుణంగా అన్నదాతలు సాగు పద్ధతులు మార్చుకోవాలని, రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు వంటి వాటికి డిమాండ్ వచ్చిందన్నారు. చిరు ధాన్యాల సాగు మరింత పెరగాలని, ప్రకృతి వ్యవసాయం పెద్ద ఎత్తున చేపట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అగ్రి టెక్ ను ప్రోత్సహిస్తుందని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు బిందు సేద్యం పై 100 శాతం సబ్సిడీని ప్రభుత్వం పునరుద్ధరించిందన్నారు. రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ - పి.యం. కిసాన్ పథకం కింద రెండు విడతలు విడుదల జరిగిందన్నారు. సాగు భూమి కలిగి ఉన్న భూ యజమాని రైతు కుటుంబాలకు, అటవీ భూమి సాగుదారు కుటుంబాలకు అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు, పి.యం. కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలు వెరసి సంవత్సరానికి రూ.20 వేలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో గత ఆగస్టు 2న మొదటి విడతగా 46,85,838 రైతుల ఖాతాల్లో రూ.3174.43 కోట్లు (కేంద్ర, రాష్ట్ర నిధులు) జమ చేయగా. రెండో విడతగా నవంబరు 19న 46,85,838 రైతుల ఖాతాల్లో రూ. 3135.01 కోట్లు (కేంద్ర, రాష్ట్ర నిధులు) జమ చేయడం జరిగిందని తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులు పాల్గొని వ్యవసాయ, అనుబంధ శాఖల పరిజ్ఞానాన్ని క్షేత్రస్థాయిలో తెలుసుకోవాలని కోరారు. రైతు సమస్యలను పరిష్కరించడానికి వారానికి రెండు రోజులు, రోజుకు రెండు గ్రామాల చొప్పున ఖరీఫ్ 4 నెలలు, రబీలో 4 నెలలు నిర్వహిస్తున్నామని అన్నారు. రైతులకు పనిముట్లు పంపిణీ, కంబైన్డ్ హార్వెస్టర్లతో కూడిన కస్టమ్ హైరింగ్ కేంద్రాలు ఏర్పాటు జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కిసాన్ డ్రోన్ లతో కూడిన గ్రామ స్థాయి వ్యవసాయ యంత్రాల బ్యాంకులను ఏర్పాటు చేయడం జరుగుతుందని వాటిని వినియోగించుకోవాలని కోరారు. ఖరీఫ్ లో 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయుటకు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని చెప్పారు. కొనుగోలు చేసిన 48 గంటలోనే చెల్లింపులు జరుపుటకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# మూడు పురస్కారాలతో
## డాక్టర్ ధూళిపాళ్ల భరత్ కుమార్




**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పట్టణానికి చెందిన డాక్టర్ దూళిపాళ్ల భరత్ కుమార్ మూడు ప్రతిష్టాత్మక పురస్కారాలను అందుకున్నారు. మొదటగా పిడుగురాళ్ల బ్రాంచ్ అభివృద్ధి విశేషణ విశేష సేవలకు గాను డాక్టర్ భరత్ కుమార్ కి ప్రెసిడెంట్ అప్రిసియేషన్ అవార్డు లభించింది. ఈ అవార్డును ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ ఎం ఏ) నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ దిలీప్ భానుశాలి చేతుల మీదుగా అందుకున్నారు. అదేవిధంగా 2024 - 25 సంవత్సరంలో పిడుగురాళ్ల బ్రాంచ్ లో కొత్త సభ్యత్వ నమోదు 31.5% పెంపు సాధించినందుకు మరో ప్రత్యేక పురస్కారాన్ని ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జి నందకిషోర్ ప్రధానం చేశారు. అంతేకాకుండా పిడుగురాళ్ల బ్రాంచ్ నిర్వహించిన డాక్టర్స్ డే కార్యక్రమానికి విశిష్ట పురస్కారం లభించింది ఈ ఆవార్డును ఐఎంఏ రాష్ట్ర నూతన అధ్యక్షుడు డాక్టర్ సంగారాజు బాలరాజు అందజేశారు. ఈ కార్యక్రమం అన్నమయ్య జిల్లా రాజంపేటలో నవంబర్ 22, 23 తేదీలలో నిర్వహించిన 67వ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఐ ఎం ఏ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కాన్ఫరెన్స్ లో 2024 -25 సంవత్సరానికి గాను పిడుగురాళ్ల బ్రాంచ్ కి చెందిన డాక్టర్ ధూళిపాళ్ల భరత్ కుమార్ అందుకున్నారు. ఈ సందర్భంగా పిడుగురాళ్ల బ్రాంచ్ ను అడ్మినిస్ట్రేటివ్ గా బలపరిచేందుకు, సభ్యత్వం పెంపు, కాన్స్టిట్యూషన్ ఆమోదం, పాన్ కార్డు, సొసైటీ రిజిస్ట్రేషన్, బ్యాంక్ అకౌంట్ ఏర్పాటు వంటి కీలక కార్యక్రమాలు చేపట్టినందుకు - డాక్టర్ దూళిపాళ్ల భరత్ కుమార్ ని నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ దిలీప్ భానుశాలి, స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ జి. నందకిషోర్, నూతన ప్రెసిడెంట్ డాక్టర్ సంగారాజు బాలరాజు, ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ శ్రీహర్ రావు అభినందించారు. ఈ రాష్ట్ర స్థాయి అవార్డులలో మూడు పురస్కారాలు అందుకోవడం పిడుగురాళ్ల బ్రాంచ్ కు గర్వకారణమని రాబోయే సంవత్సరంలో మరింత విస్తృతమైన సామాజిక వైద్య సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పిడుగురాళ్ల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ ధూళిపాళ్ల భరత్ కుమార్ మీడియాకు తెలిపారు.

# ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు సారథ్యంలో సియస్ఆర్ ద్వారా అభివృద్ధి
## ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్ సిబ్బందికి 40 కంప్యూటర్లు బహుకరణ



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సియస్ఆర్) కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. ఇటీవల హైదరాబాదులో జరిగిన దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద సియస్ఆర్ సమ్మిట్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన తన నియోజకవర్గ అభివృద్ధికి కార్పొరేట్ సంస్థల సహకారాన్ని కోరారు. దీని ఫలితంగా పల్నాడు జిల్లా నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్స్‌లో కంప్యూటర్ల అవసరాన్ని గుర్తించి సియస్ఆర్ నిధులతో 40 కంప్యూటర్లను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, ఇన్‌చార్జి కలెక్టర్ సూరజ్ ధనుంజయ డి ఆర్వో మురళి సమక్షంలో ఈ కంప్యూటర్లను హాస్టల్ సిబ్బందికి అందజేశారు. ఇందులో ఎమ్మెల్యే అరవిందబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. హైదరాబాదులోని శిల్పకళా వేదికలో నవంబర్ 12న జరిగిన సియస్ఆర్ సమ్మిట్ - 2వ ఎడిషన్‌లో డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ కార్పొరేట్ వ్యాపారవేత్తలు సమాజ సేవను తప్పనిసరిగా చేపట్టాలని పిలుపునిచ్చారు. సియస్ఆర్ అనేది కేవలం చట్టం మాత్రమే కాదు ప్రతి వ్యాపారవేత్త యొక్క నైతిక బాధ్యత. పర్యావరణ పరిరక్షణ ఉద్యోగుల సంక్షేమం పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలి. వ్యాపార లాభాల్లో 2 శాతం నిధులను సమాజానికి పంచాలి అని ఆయన అన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో రోడ్లు, విద్య, ఆరోగ్యం, సాగునీటి సరఫరా, మహిళా సాధికారత వంటి అభివృద్ధి పనులకు సియస్ఆర్ నిధులు ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. కార్పొరేట్ సంస్థలు యన్ జి ఓ ల మధ్య సహకారం గ్రామీణ ప్రాంతాల్లో గొప్ప మార్పు తెస్తుందని చెప్పారు. ఈ సమ్మిట్‌లో సియస్ఆర్ ప్రతినిధులను నరసరావుపేట నియోజకవర్గంలో పర్యటించాలని కోరిన ఎమ్మెల్యే, స్థానిక అవసరాలను అర్థం చేసుకుని జాయింట్ ప్రాజెక్టులు ప్రారంభించాలని సూచించారు. డాక్టర్ చదలవాడ అరవిందబాబు సారథ్యంలో జరుగుతున్న ఈ సియస్ఆర్ కార్యక్రమాలు నియోజకవర్గ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి టిడిపి కార్యకర్తలు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.


# సాంస్కృతిక పురస్కారం అందుకున్న గాదెనాగభూషణం



**మంగళగిరి మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా ప్రభుత్వ అధికారు లు ఆధ్వర్యంలో, మల్లెతీగ సాహిత్య సేవా సంస్థ నేతృత్వంలో, విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం లో జరిగిన జాతీయ సాంస్కృతిక ఉత్సవాలలో గుంటూరుజిల్లా నుండి ఉండవల్లి గ్రామానికి చెందిన రంగస్థల, రేడియో, టివి, సినీనటుడు,రచయిత, దర్శకుడు గాదెనాగభూషణం ను ఎన్.టి.ఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషా సాంస్కృతిక పురస్కారంతో సత్కరించారు. ఒక గ్రామీణ కళాకారునిగా తన విశేష ప్రతిభ తో కళారంగంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్న గాదెనాగభూషణంను ఎన్నో రాష్ట్ర స్థాయి,జాతీయ స్థాయి అవార్డులు, రివార్డులు వరించాయి. వీటితోపాటు రాష్ట్ర ప్రభుత్వం కళాకారులకు ప్రతిష్టాత్మకం గా అందించే కందుకూరి విశిష్ట పురస్కారాన్ని 2025 సంవత్సరం లో గాదెనాగభూషణం అందుకున్నారు. తాజాగా జాతీయ సాంస్కృతిక ఉత్సవాలలో కలెక్టర్ లక్ష్మీషా చేతుల మీద గా సాంస్కృతిక పురస్కారం అందుకున్న గాదెనాగభూషణంను ఉండవల్లి గ్రామ ప్రజలు, కళారంగంలోని ప్రముఖులు ప్రశంశించారు.

# కెఎల్ యూలో అధ్యాపకులకు శిక్షణా శిబిరం ప్రారంభం

**మంగళగిరి మేజర్ న్యూస్ :** తాడేపల్లి మండలం వడ్డేశ్వరం కెఎల్ యూనివర్శిటీలో ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీ క్యూ ఎన్ ఎక్స్ తో కలిసి అద్యాపకులు, విద్యార్ధులకు ప్రత్యేక శిక్షణనిచ్చేందుకు శిక్షణా శిబిరాన్ని సోమవారం కెఎల్ యు ప్రో వైస్ చాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకట్ రామ్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యాపకు ల, విద్యార్ధుల నైపుణ్యాలను పెంపొందించడానికి ఇటువంటి ఎఫ్‌డిపిలు ఎంతగానో దోహదపడతా యన్నారు. క్యూ ఎన్ ఎక్స్ అనే సాఫ్ట్ వేర్ కంపెనీ 1980లో కెనడియన్ కంపెనీ క్వాంటం సాఫ్ట్ వేర్ సిస్టమ్స్ స్థాపించిందని అన్నారు. తరువాత దీనిని క్యూ ఎన్ ఎక్స్ సాఫ్ట్ వేర్ సిస్టమ్స్ అని పేరు మార్చారని అన్నారు. ఇది ఆటోమోటివ్, పారిశ్రామిక రంగాలలో ఖచ్చితమైన సమయం అవసరమయ్యే అప్లికేషన్లలో పాల్గొన్న ఒక సంస్థ అని తెలిపారు. మైక్రోకెర్నల్ ఆర్కిటెక్చర్ ఈ డిజైన్ ప్రక్రియలను వేరు చేస్తుందన్నారు. లోపాలను వేరు చేయగల మరింత సురక్షితమైన, బలమైన వ్యవస్థను అందిస్తుందన్నారు. క్యూ ఎన్ ఎక్స్ ఇప్పుడు బ్లాక్‌బెర్రీలో ఒక విభాగమని, ఇది ముఖ్యంగా ఆటోమోటివ్ రంగంలో దాని అభివృద్ధిలో భారీగా పెట్టుబడి పెట్టిందన్నారు. భవిష్యత్ ఇంజనీర్లను తమ కంపెనీ, క్లయింట్‌లకు సిద్ధం చేసే వారి చొరవలో భాగంగా దీనిలో భాగంగా క్యూ ఎన్ ఎక్స్ భారతదేశంలోని వివిధ కళాశాలలు, విశ్వవిద్యాలయాలతో సహకరించడానికి ఒక చొరవను తీసుకుందన్నారు. తొలి ప్రయత్నంగా ఆంధ్రప్రదేశ్‌లోని కెఎల్ యూనివర్శిటీని ఈ ప్రయోజనం కోసం ఎంచుకుందన్నారు. ఇక్కడ 1.25 కోట్లకు పైగా విలువైన సాఫ్ట్ వేర్, హార్డ్ వేర్ ఏర్పాటుతో సహా దాని శిక్షణ, ధృవీకరణ సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తోందన్నారు. ఈ చొరవ భారతదేశంలో క్యూ ఎన్ ఎక్స్ యొక్క ఇండియన్ టెక్నాలజీ, ట్రైనింగ్ పార్టనర్ పిఐ టెక్నాలజీస్ బెంగళూరు ద్వారా అందించబడుతోందన్నారు. తొలి అడుగులో బాగంగా క్యూ ఎన్ ఎక్స్ వరుస ఆన్‌లైన్ ప్రోగ్రామ్‌ల తర్వాత, రాత పరీక్ష, ఇంటర్వ్యూ తర్వాత, ఆంధ్రప్రదేశ్‌లోని 19 కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో కలిపి మొత్తం 58 మంది అధ్యాపకుల సమూహాన్ని ఎంపిక చేసింది, వీరిలో 7 మంది అధ్యాపకులు కెఎల్ విశ్వవిద్యాలయానికి చెందినవారన్నారు. దీనిలో అధ్యాపకులకు ఒక వారం పాటు ఆటోమోటివ్, ఏరోస్పేస్ అప్లికేషన్‌ల కోసం రియల్ టైమ్ ఎంబెడెడ్ సిస్టమ్‌లకు సంబంధించిన క్యూ ఎన్ ఎక్స్ యొక్క సాఫ్ట్ వేర్ పై పట్టు సాదిస్తారు. ఆ తర్వాత ఈ అధ్యాపకులు తదుపరి 1.5 నెలల పాటు స్వీయ-పేస్డ్ మోడ్‌లో చేయాల్సిన క్యూరేటెడ్ ప్రాజెక్ట్ పనిని నిర్వహిస్తారు, ఇది ఈ ఎఫ్ డిపి చివరి నాటికి క్యూ ఎన్ ఎక్స్ లో సర్టిఫికేషన్ పొందడానికి వారికి సహాయపడుతుంది. దీని తరువాత కెఎల్ విశ్వవిద్యాలయంతో సహా ఈ 19 విశ్వవిద్యాలయాలు, కళాశాలలలోని విద్యార్థుల సమూహాన్ని ఎంపిక చేసి, ఈ సర్టిఫైడ్ ఫ్యాకల్టీ ద్వారా శిక్షణ ఇస్తారు. కెఎల్ విశ్వవిద్యాలయంలో నైపుణ్య అభివృద్ధి డీన్ డాక్టర్ ఎ శ్రీనాథ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి కెఎల్ విశ్వవిద్యాలయాన్ని ఎంచుకున్నందుకు క్యూఎన్ఎక్స్, పిఐ స్క్వేర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కెఎల్ విశ్వవిద్యాలయ క్యాంపస్‌లో క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ, సిఆర్ఎం టూల్స్-సేల్స్‌ఫోర్స్, సర్వీస్‌నౌ, ఆపిల్ ఇంక్ మొదలైన వాటిలో ఏర్పాటు చేసిన 34 విభిన్న నైపుణ్య అభివృద్ధి కేంద్రాల ద్వారా వివిధ చర్యలను కూడా నొక్కి చెప్పారు. పిఐ స్క్వేర్ నిపుణులు పిఐ స్క్వేర్‌లోని ఐసెట్ అకాడమీ హెడ్ ఎం దశరథ బృందం తరువాత అధ్యాపక సభ్యుల కోసం ఎఫ్‌డిపిని ప్రారంభించారు.



# నేడు కొత్త గణేశుని పాడులో రైతన్న.. మీకోసం ఎమ్మెల్యే యరపతినేని రాక

**మాచవరం మేజర్ న్యూస్ :** వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు, రైతుల జీవనోన్నతికి "అన్నదాత సుఖీభవ" ఇంటింటి ప్రచారంలో భాగంగా నిర్వహిస్తున్న "రైతన్నా.. మీకోసం" కార్యక్రమంలో, సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మాచవరం మండలం కొత్తగణేషునుపాడు గ్రామంలో మంగళవారం రైతన్న ...మీకోసం కార్యక్రమం, మల్లావోలు లో నూతన చర్చి ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు రానున్నట్లు మండల స్పెషల్ ఆఫీసర్, వ్యవసాయ సహాయ సంచాలకులు బి శ్రీకృష్ణదేవరాయలు, టిడిపి మండల కన్వీనర్ బడి గుంచల వెంకటేశ్వర్లు తెలిపారు.

ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116

## గురజాల. 1,50,000 విరాళం అందజేసిన యరపతినేని



గురజాల మేజర్ న్యూస్ : గురజాల లోని వాగ్దేవి కాలేజీ వద్ద నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి దేవస్థానం అన్న ప్రసాదన్న వితరణ షెడ్డులో సోమవారం ఐదు రోజుల సర్ది కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి ఈ సందర్భంగా ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు రూ. 1,50,000 విరాళాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యరపతినేని ఆయన తనయుడు నిఖిల్ పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం మరో అడుగు గ్రామాల్లో జోరుగా 'రైతన్న-మీకోసం' ప్రచారం



-మంగళగిరి మండలంలో 'రైతన్న - మీకోసం' కార్యక్రమం ప్రారంభం

మంగళగిరి మేజర్ న్యూస్ : మంగళగిరి మండల వ్యాప్తంగా సోమవారం ప్రారంభమైన 'రైతన్న-మీకోసం' కార్యక్రమం గ్రామగ్రామాన ఉత్సాహంగా సాగింది. ప్రతి గ్రామంలో రైతు భరోసా సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి సందేశం, ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పంచసూత్ర ప్రణాళిక వివరాలను కలిగిన కరపత్రాలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమం భాగంగా రైతుల ఆండ్రాయిడ్ ఫోన్లలో ఏపీ ఏఐఎంఎస్ 2.0 యాప్‌ను ఇన్‌స్టాల్ చేస్తూ, ఆ యాప్ ద్వారా అందుబాటులో ఉన్న సేవలను వివరణాత్మకంగా తెలియజేశారు. పెదవడ్లపూడి గ్రామంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమానికి మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, వైస్ చైర్మన్ యర్రగుంట్ల భాగ్యారావు, మంగళగిరి ఏడీవీ తోటకూర శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి జె. శైలజ రాణి, ఉద్యానవన అధికారి కె. దీపిక, మార్కెట్ యార్డ్ సెక్రటరీ ప్రభా రాణి, రైతు భరోసా సిబ్బంది, పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాదల రమేష్ బాబు, యేళ్ళ శివరామయ్య, పవన్, గుడిమెట్ల జయరాం తదితరులు గ్రామాల్లోని ప్రతి రైతు వద్దకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలు, వాటి ప్రయోజనాలు, 'రైతన్న-మీకోసం' కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యాలను వివరించారు.

## వి.జె డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభం




మంగళగిరి మేజర్ న్యూస్ : నగరంలోని వి.జె డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ఆధ్వర్యంలో ద్వారకానగర్‌లో ప్రత్యేక శిబిరం సోమవారం ప్రారంభమైంది. శిబిరాన్ని కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ ప్రెగడ రాజశేఖర్ ప్రారంభించారు. వారం రోజులపాటు నిర్వహించనున్న ఈ శిబిరంలో సామాజిక సేవా కార్యక్రమాలు, అవగాహన సదస్సులు, విద్యా ప్రచారం కార్యక్రమాలు చేపడతామని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గోపిచాత సురేష్ బాబు తెలిపారు. శిబిరం మొదటి రోజున మహిళా విద్యపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ద్వారకానగర్ సచివాలయం వార్డు వెల్ఫేర్ సెక్రెటరీ ఎస్. సుమలత మాట్లాడుతూ మహిళా విద్య సమాజంలో ఆర్థిక స్వావలంబనకు, కుటుంబ అభివృద్ధికి, పేదరిక నిర్మూలనకు కీలకమని పేర్కొన్నారు. విద్య ద్వారా మహిళలు ఉద్యోగావకాశాలు పొందడంతో పాటు సామాజికంగా బలపడతారని చెప్పారు. మరొక అతిథి సచివాలయం అడ్మిన్ సెక్రటరీ భాను ప్రకాష్ మాట్లాడుతూ మహిళా విద్య ద్వారా బాల్యవివాహాలు, వరకట్నం, లింగ వివక్ష వంటి సామాజిక సమస్యలను తగ్గించవచ్చని అభిప్రాయపడ్డారు. చదువుకున్న మహిళ సమాజాన్ని మార్చు దిశగా నడిపించగలదని అన్నారు. కళాశాల కరస్పాండెంట్ ప్రెగడ రాజశేఖర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న బేటీ బచావో-బేటీ పడావో, సర్వ శిక్షా అభియాన్, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, మహిళా విద్యార్థుల కోసం ప్రత్యేక స్కాలర్‌షిప్‌లు, ఉచిత పాఠ్యపుస్తకాలు, సైకిల్ పథకాలు వంటి పథకాలను వినియోగించుకొని ప్రతి మహిళా విద్యను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నాదెళ్ల శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ గంజి లక్ష్మీ, ప్రోగ్రాం అధికారులు గోపిచాత సురేష్ బాబు, శిఖ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా రైతన్న మీకోసం కార్యక్రమం



- సాగుకు సాంకేతికత తోడైతే అద్భుతాలు ..!
- రైతును రోడ్డు పాలు చేసిన ఘనుడు జగన్ రెడ్డి..!
- వరికపూడిశెల నిర్మించకుంటే రాజకీయ సన్యాసమే..!
- ఎమ్మెల్యే జూలకంటి..!

వెల్దుర్తి మేజర్ న్యూస్ : సాగుకు సాంకేతికత తోడైతే అద్భుతాలు సృష్టించవచ్చునని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం మండల పరిధిలోని శిరిగిరిపాడు గ్రామంలో కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా స్థానిక ఆంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదికపై రైతన్నా మీకోసం కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో పర్యటించి, రైతన్న మీకోసం కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం, వ్యవసాయంలో తీసుకోవాల్సిన మెలకువలను గురించి రైతులకు వివరిస్తూ.., కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ..రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపేట వేస్తుందని.., రైతును రాజును చేయడం కోసమే రైతన్నా మీకోసం కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. వారం రోజుల్లో రైతు స్థితిగతులను టెక్నాలజీకి అనుసంధానం చేయడనే ధ్యేయంగా అధికారులు.., కూటమి పార్టీల నాయకులు పనిచేస్తారని స్పష్టం చేశారు. రైతులను అన్నివిధాలుగా ఆదుకోవడం కోసం సీఎం చంద్రబాబు, మంత్రి అచ్చెంనాయుడు నిరంతరం శ్రమిస్తున్నారని, వ్యవసాయాన్ని సాంకేతికతను అనుసంధానం చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వెల్లడించారు.

**రైతును రోడ్డు పాలు చేసిన ఘనుడు జగన్ రెడ్డి..!**

2014 - 2019 టిడిపి ప్రభుత్వం లో రైతుకు 33 రకాల సంక్షేమ పథకాలను అందించి అక్కున చేర్చుకుందని ఎమ్మెల్యే జూలకంటి గుర్తు చేశారు. జగన్ రెడ్డి రద్దు చేసిన ప్రతి ఒక్క పథకాన్ని కూటమి ప్రభుత్వం తిరిగి అమలు చేస్తుందని వివరించారు. సాగుకు అవసరమైన అన్ని రకాల యంత్రాలు సబ్సిడీపై అందిస్తున్నామన్నారు. పంట గిట్టుబాటు ధరలు, ధరల స్థిరీకరణ నిధి, పంట భీమా, సబ్సిడీపై యంత్రాలు అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని చెప్పుకొచ్చారు.

**వరికపూడిశెల నిర్మించకుంటే రాజకీయ సన్యాసమే..!**

వరికపూడిశెల నిర్మించకుంటే రాజకీయ సన్యాసాన్ని తీసుకునేందుకైనా వెనకాడనని ఎమ్మెల్యే జూలకంటి భీష్మించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణానికి అడ్డంకులుగా మారిన కీలక అనుమతులను కేంద్రంతో మాట్లాడి, లైన్ క్లియర్ చేసిందని చెప్పారు. 84 వేల ఎకరాల సాగునీటి, లక్షలాదిమందికి తాగునీటి అవసరాలను తీర్చే ఒకబృహత్తర ప్రాజెక్ట్ వరికపూడిశెల అని ఆయన ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జగదీశ్వర్ రెడ్డి, తహశీల్దార్ రాజశేఖర్ నాయక్, ఏవో బాలాజీ గంగాధర్, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేసిన సంఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలి

### - రైతుసంఘం, భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) డిమాండ్

మంగళగిరి మేజర్ న్యూస్ : మంగళగిరి మండలం కురగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఫిక్స్‌డ్ డిపాజిట్ల పేరుతో కోట్లాది రూపాయల కుంభకోణం చోటుచేసుకోవడం దారుణమని రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మంగళగిరిలోని వేములపల్లి శ్రీకృష్ణ భవన్ సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...రైతుల డిపాజిట్లను నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని నకిలీ బాండ్లతో మోసం చేసిన సొసైటీ సీఈఓ రమేష్‌పై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. 2012 నుంచి సొసైటీలో పనిచేస్తున్న సీఈఓ రమేష్, రైతులు పెట్టిన డిపాజిట్లకు నకిలీ బాండ్లు ఇచ్చి, ప్రతినెల వడ్డీ చెల్లిస్తున్నట్లు చూపుతూ సంవత్సరాలుగా భారీ మోసం చేశాడని తెలిపారు. గత ఆగస్టు నెల 31న రమేష్‌ను సస్పెండ్ చేసినప్పటికీ, అతని వద్ద ఉన్న డబ్బులను రికవరీ చేయకపోవడం, రికవరీ చర్యలు తీసుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. కుంభకోణ విషయం బయటపడిన తర్వాత రైతులు పెద్ద సంఖ్యలో సొసైటీని ముట్టడి చేయడంతోనే అధికారులు విచారణకు కదిలారని వెంకటేశ్వరరావు ఆరోపించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, ఒక్క రైతు కూడా నష్టపోకుండా న్యాయం చేయాలని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం, భారత కమ్యూనిస్టు పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. సిపిఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ, నీరుకొండ-కురగల్లు బ్రాంచ్‌లో 10 నుండి 11 కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందనే విషయం తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. 2023లోనే 65 లక్షల రూపాయలు అనుమానాస్పదంగా డ్రా చేసినట్లు ఆరోపణలు ఉన్నప్పటికీ



అధికారులు పెద్దగా పట్టించుకోకపోవడం ఆశ్చర్యమని అభిప్రాయపడ్డారు. రైతులు పొలాలు అమ్ముకొని అవసరాల కోసం డిపాజిట్ చేసిన డబ్బులను ఈ విధంగా దోచుకోవడం అమానుషమని అన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, సీఈఓ రమేష్ వద్ద నుండి రైతుల డిపాజిట్లను పూర్తిగా రికవరీ చేసి రైతులకు న్యాయం చేయాల్సిందిగా నాయకులు డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకు రైతుల వెంట నిలబడతామని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య అన్నారు. సిపిఐ మండల కార్యదర్శి జాలాది జాన్‌బాబు మాట్లాడుతూ, సహకార బ్యాంకుల్లో కూడా ఇటువంటి మోసాలు జరుగడాన్ని అధికారులు పట్టించుకోకపోవడం ఆందోళన కలిగిస్తున్నదని తెలిపారు. రమేష్‌ను సస్పెండ్ చేసే ముందే రికవరీ చర్యలు ఎందుకు చేపట్టలేదని ఆయన ప్రశ్నించారు. సస్పెండ్ చేసిన తరువాత రైతులు ఎవరిని అడగాలనే స్థితికి చేరుకున్నారని అన్నారు. సిపిఐ నాయకులు ఆర్వల వెంకటరామయ్య మాట్లాడుతూ "రైతులను మోసం చేసిన ఎఫ్‌డీ కుంభకోణంలో అప్పటి సొసైటీ సీఈఓ రమేష్ పై తక్షణమే చర్యలు తీసుకుని, రైతులకు డిపాజిట్ నగదును వెంటనే చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## యువగళం పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్ చేసిన నిరుద్యోగ భృతి హామీనీ అమలు చేయాలి

### కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన ఏ ఐ వై యఫ్ నాయకులు కె.మల్లికార్జున్, రాంబాబు నాయక్




నరసరావుపేట రూరల్ కలెక్టర్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ దిశగా అడుగులేస్తున్నదని దీనివలన ప్రభుత్వ కొలువులు కనుమరుగయ్యే అవకాశం ఉన్నదని ఏఐవైఎఫ్ చిలకలూరిపేట నియోజకవర్గ కార్యదర్శి కే మల్లికార్జున్, రాంబాబు నాయక్ తెలిపారు. నిరుద్యోగుల పలు సమస్యలమీద పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం



అందజేసిన అనంతరం ఏ ఐ వై యఫ్ నాయకులు మల్లికార్జున్ రాంబాబు నాయక్ మీడియాతో మాట్లాడుతూ యువగలం పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్ నిరుద్యోగులకు అనేక హామీలు ఇచ్చారని, అందులో భాగంగానే 20 లక్షల ఉద్యోగాలు రూపకల్పన చేస్తామని, మూడు వేల రూపాయలు నిరుద్యోగ భృతి అందజేస్తామని ఇచ్చిన హామీని అటకెక్కించా రని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కాలం గడిచిన నిరుద్యోగుల సమస్యల గురించి ఆలోచన చేయకుండా ,వ్యవస్థలను ప్రైవేటీకరణ వైపు తీసుకువెళ్ళే దిశగా అడుగులేస్తున్నా రని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి హామీ కల్పించాలని లేదా నిరుద్యోగ భృతి మూడు వేల రూపాయలు ఇవ్వాలని, పోలీస్ శాఖలో ఖాళీలు ఉన్నటువంటి 11 వేల ఉద్యోగాలు భర్తీ చేయాలని, గ్రంథాలయ శాఖలో ఖాళీగా ఉన్నటువంటి ఉద్యోగాలను భర్తీ చేయాలని, అమరావతి రాజధానిని ఫ్రీజోన్ చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏ ఐ వై యఫ్ గా డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై యఫ్ నాయకులు లక్ష్మీపతి, వెంకటేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళ పోస్టర్ ను విడుదల చేసిన జిల్లా కలెక్టర్

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి ఆదేశముల మేరకు ఆంధ్రప్రదేశ్ లో ఉన్నటువంటి నిరుద్యోగ సమస్యను రూపుమాపడానికి కృషి చేస్తున్నది. దీనిలో భాగముగా నిరుద్యోగ యువతకు వారికి ఉద్యోగ మేళాలు నిర్వహించి ఉద్యోగాలు ఇప్పించడం జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో మంత్రివర్యులు మరియు మంగళగిరి శాసన సభ్యులు నారా లోకేష్ ఆధ్వర్యంలో ఈ నెల 29-11-2025వ తేదీన స్థానిక వి.టి.జె.ఎం, ఐ.వి.టి.ఆర్ డిగ్రీ కళాశాల, మంగళగిరి, గుంటూరు జిల్లా నందు జరగబోవు ఉద్యోగ మేళా పోస్టర్ను ఎ.తమీమ్ అన్సారియ, కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్, ఎస్.ఆర్. శంకరన్ కాన్ఫరెన్స్ హాల్, గుంటూరు కలెక్టరేట్ నందు జాబ్ మేళ పోస్టర్ ను విడుదల చేసిన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిరుద్యోగ సమస్యను రూపుమాపడానికి కృషి చేస్తున్నది అని తెలియజేశారు. ఈ జాబ్ మేళాకు సుమారు 10 కి పైగా కంపెనీలు పాల్గొంటున్నాయి, 262 కంటే ఎక్కువ ఉద్యోగ అవకాశములు ఉన్నాయి. కావున జిల్లా లో వున్నా యువతి యువకులు ఈ జాబ్ మేళాలో లో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం, చేసుకొనవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, డిప్యూటీ కలెక్టర్ లు గంగ రాజు, లక్ష్మి కుమారి, శ్రీనివాస్, పీడీ డీఆర్డీఏ టీ.వి. విజయ లక్ష్మి, గుంటూరు జిల్లా ఉపాధి కల్పనా అధికారి, దుర్గాబాయి, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి శ్రీ కొండా సంజీవరావు తదితరులు



పాల్గొన్నారు.గుంటూరు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కొండా సంజీవరావు మాట్లాడుతూ ఈ మెగా జాబ్ మేళాలో 10వ తరగతి నుంచి బి.టెక్ వరకు చదువు కొన్న ప్రతి ఒక్కరు ఈ జాబ్ మేళ లో పాల్గొని ఈ గొప్ప అవకాశమును సద్వినియోగం చేసుకొనవలసిందిగా తెలియజేశారు. జీతం వారి విధ్యర్హతను బట్టి సుమారు 10,000 - 30,000 రూపాయల వరకు ఉండవచ్చని తెలిపారు. ఈ జాబ్ డ్రైవ్ కు ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, బి.టెక్, డిప్లొమా, ఫార్మసి, మరియు పి.జి విభాగముల వరకు చదువుకున్నటు వంటి 18-25 సం॥ల వయసు గల నిరుధ్యోగ యువతి యువకులు వారి బయోడేటా లేదా రెస్యూమ్, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ నకలు మరియు పాస్ పోర్ట్ ఫోటో తో నేరుగా ఇంటర్వ్యూ కు హాజరు కాగలరు. అదనపు వివరాలకు సంప్రదించవలసిన నంబర్లు : జి.వి.ఎస్. సాయి కుమార్ (8074597926), ఎస్కె. బాజీ (7780588993), పి. శ్రావణి (9347372996). ఔత్సాహిక యువతి యువకులు ముందుగా https://naipunyam.ap.gov.in అనే వెబ్ సైట్ నందు రిజిస్టర్ చేసుకోగలరు. మరిన్నివివరములకు టోల్ ఫ్రీ నంబర్: 9988853335, 8712655686, 8790118349, 8790117279, పైన తెలిపిన నంబర్లను సంప్రదించగలరు.

## ఊపొందుకున్న ఎన్జీవో అసోసియేషన్ ఎన్నికల సందడి




**తెనాలి మేజర్ న్యూస్ :** ఈనెల 29వ తేదీన జరగనున్న ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఇరుపక్షాల ప్యానెల్ అభ్యర్థులు ప్రచారంలో మునిగిపోయారు. గతంలో దీర్ఘకాలం అసోసియేషన్ నాయకులుగా పనిచేసిన వారి పూర్తి మద్దతుతో వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న కె మోహన్ చౌదరి అధ్యక్షులుగా, శ్రీనివాస్ రెడ్డి నాంచారయ్య తదితరులు ఉపాధ్యక్షులుగా, వీరితోపాటు మరికొంతమంది కార్యదర్శులుగా, సెక్రటరీలు గా మోహన్ చౌదరి ప్యానల్ లో ఉండగా మరోవైపు సాంఘిక సంక్షేమ శాఖలో పనిచేస్తున్న భిక్షాలు అధ్యక్షులుగా, మరి కొంతమంది ఉపాధ్యక్షులుగా కార్యవర్గ సభ్యులుగా ఉన్న ప్యానల్ పోటీలో పాల్గొంటున్నాయి. ఈ ఎన్జీవో అసోసియేషన్ లో వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించి మొత్తం 1059 మంది ఓటర్లుగా ఉన్నారు. ఈనెల 29న కొత్తపేటలోని ఎన్జీవో హెూం లో జరిగే ఎన్నికలలో వీరు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికలు 29 న ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు జరగనున్నాయి. అదే రోజు సాయంత్రం 4 గంటలకు కౌంటింగ్ జరగనుంది. ఎన్నికల ఫలితాలు రాత్రికి వెలుబడనున్నాయి. ఇరుప్యానెల్స్ పోటీలో ఉన్న నాయకులు వారి

- ❖ పోటాపోటీగా ఇరుపక్షాల ప్యానల్స్ ప్రచారం
- ❖ గెలుపు పై ఎవరి ధీమా వారిదే
- ❖ గతంలో నాయకులుగా పనిచేసిన మద్దతు కూడగట్టడంలో మోహన్ చౌదరి ప్యానెల్ సఫలం

మద్దతుదారులు ఓటర్లుగా వివిధ శాఖలో ఉన్న వారిని కలిసే పనిలో నిమగ్నమయ్యారు. వ్యక్తిగతంగా వారి కార్యాలయాలకు వెళ్లి తమ ప్యానెల్ కు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఒక వర్గానికి పోటీగా మరో వర్గం ఆయా ప్రాంతాలలో ఉన్న వారిని కలిసి గెలుపు కోసం తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా మెడికల్, వెటర్నరీ, ట్రెజరీ, నీటిపారుదల శాఖ, పంచాయతీరాజ్ శాఖ, స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ వంటి శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు ఓటర్లుగా ఉన్నారు. వీరుతోపాటు నూతనంగా సచివాలయ సిబ్బంది కూడా ఎన్నికల్లో పోటీల్లో పాల్గొనడం గమనార్హం. సచివాలయ సిబ్బంది దాదాపుగా అందరూ మోహన్ చౌదరి ప్యానెల్ కు మద్దతు ఇస్తున్నట్టు తెలుస్తోంది. అందుకు సంబంధించి ఎన్జీవో అసోసియేషన్ మాజీ నాయకులు ఇప్పటికే సచివాలయ రాష్ట్రస్థాయి నాయకులతో సంప్రదింపులు జరపటం, వారు తెనాలి వచ్చి మోహన్ చౌదరి ప్యానెల్ కు మద్దతు తెలపాలని సచివాలయ సిబ్బందికి తెలియజేసినట్లు సమాచారం. గతంలో అసోసియేషన్ల నాయకులుగా పనిచేసిన వారి మద్దతుతో గెలుపు ఖాయమని మోహన్ చౌదరి ప్యానెల్ లో గెలుపు ధీమా వ్యక్తం చేస్తోంది. తెనాలి అర్బన్ ,రూరల్, చేబ్రోలు మండలం వంటి వివిధ ప్రాంతాల్లో ఎన్జీవో అసోసియేషన్ సభ్యులుగా ఉన్నారు. ఈ సభ్యుల జాబితా అంతా ఆయా ప్యానల్ వారు జాబితా తయారు చేసుకుని ప్రతి ఒక్కరినీ వ్యక్తిగతంగా కలిసి గెలుపు కోసం తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నికలలో పాల్గొని ఇరు ప్యానల్స్ వారు ఇప్పటికే ఎన్నికల కార్యాలయాలు తెరచి సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఒకరికి తెలియకుండా ఒకరు ఓటర్లను తమ వైపు తిప్పుకునే ప్రయత్నం తీవ్రంగా జరుగుతోంది. ఎవరికివారు తగ్గేదేలే అన్న చందాన ప్రచారం మద్దతు కూడగట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఎన్నికల్లో పాల్గొనేవారు ఎన్నికల రోజున ఆధార్ కార్డ్ ,పాన్ కార్డ్ ,డ్రైవింగ్ లైసెన్స్, వంటివి గుర్తింపు కార్డు గా తెచ్చుకోవాలని ఎన్నికల నిర్వహకులు చెప్తున్నారు.

## భారత దేశ రాజ్యాంగం ఉన్నతమైనది

### మాజీ ఎమ్మెల్సీ కె ఎస్ ల క్ష్మణరావు




**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ప్రపంచ దేశాల్లో ఉన్నతమైనది భారతదేశ రాజ్యాంగం అని మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ఐదు గంటలకు బ్రాడీపేటలోని జాషువా విజ్ఞాన కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాషువా పూలే పెరియార్ లిటరేచర్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో బాలల కోసం రాజ్యాంగ ప్రవేశిక పుస్తకావిష్కరణ సభ జరిగింది. ఈ సభకు కవి జర్నలిస్టు బి.విల్సన్ అధ్యక్షత వహించారు. సభ ప్రారంభానికి ముందు కేసు లక్ష్మణరావు రచించిన వాళ్ల కోసం రాజ్యాంగ ప్రవేశిక పుస్తకాన్ని అతిథులతో కలిసి మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ పురుగు దేశాల్లో సామాజిక రాజకీయ కల్లాలు చూస్తుంటే భారతదేశ రాజ్యాంగం విలువ అర్థమవుతుందని కొనియాడాడారు. మన దేశంతో పాటు స్వాతంత్రం వచ్చిన దేశాలన్నీ రాజుల నియంతృత్వాల పరిపాల నలో సాగుతున్నాయని ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనప్పటికీ భారతదేశ రాజ్యాంగం దేశాన్ని ప్రజాస్వామ్యంగా ఉంచుతుందని అన్నారు. జనతీత నివేదిక అధ్యక్షులు వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి దశాబ్దాల కలుస్తున్న మన దేశం అభివృద్ధి కాకపోవడానికి కారణాలను విద్యార్థులు యువత అధ్యయనం చేయాలని కోరారు. ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డిప్యూటీ తాసిల్దార్ పీఏ కిరణ్ కుమార్ మాట్లాడుతూ మహిళలకు ఎక్కువ హక్కులు వచ్చింది భారత రాజ్యాంగం అని అందు కారణమైన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో వీసీకే పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కైలా గయ సుధ, రాష్ట్ర నాయకులు చిష్టి భాష, దళిత బహుజన మహాసభ కేంద్ర కమిటీ కార్యదర్శి జి.ఆర్.భగత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మాచవరం ఎంపీపీ అంబులమ్మ మృతి

### - మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరం మండలం మోర్జంపాడు గ్రామం నందు దారం లక్ష్మి రెడ్డీ తల్లి దారం అంబులమ్మా ఎంపీపీ స్వర్గస్తులవడంతో ఆమె భౌతికకాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన గురజాల నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు కాసు మహేష్ రెడ్డి, వైసిపి నాయకులు, మండల, గ్రామ అధికారులు తదితరులు ఎంపీపీ అంబులమ్మ కు నివాళులు అర్పించారు.

## పట్టణం లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయండి

### - దాచేపల్లి తహశీల్దార్ కు వినతి పత్రం అందించిన కౌన్సిలర్ షరీఫ్



తహశీల్ధార్ కు వినతి పత్రం ఇచ్చి వివరిస్తున్న షరీఫ్

**దాచేపల్లి మేజర్ న్యూస్ :** దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని వివిధ చోట్ల స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని నగర పంచాయతీ కౌన్సిలర్ షేక్ షరీఫ్ దాచేపల్లి తహశీల్దార్ శ్రీనివాసరావు కు సోమవారం వినతిపత్రం అందించారు.నగర పంచాయతీ పరిధిలోని రైల్వే స్టేషన్ రోడ్ ను విస్తరించి నూతన రోడ్ నిర్మాణం చేపట్టడం వలన అదేవిధంగా రోడ్డు విస్తరణ నడికుడి గుండా వెళ్ళే జాతీయ రహదారి కి కనెక్ట్ చేయడం వలన రైల్వే స్టేషన్ రోడ్ లో వాహనాల రద్దీ పెరగడంతో అపరిమితమైన వేగం తో వాహనాలు వస్తుండటంతో రైల్వేస్టేషన్ రోడ్ లో హాస్పిటల్స్,కాలేజి, పాఠశాలలు ఉండటం వలన రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున రైల్వేస్టేషన్ రోడ్ తో పాటు మాచర్ల రోడ్ లో అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయవలసినదిగా కౌన్సిలర్ షరీఫ్ తహశీల్దార్ కు వినతి పత్రం అందించారు. ఒకసారి నగర పంచాయతీ పరిధిలోని వివిధ చోట్ల ను పరిశీలించి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయవలసినదిగా విజ్ఞప్తి చేశారు.